విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 4 సంచిక : 63 ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ ఆదివారం 26 జూలై 2026 పేజీలు : 08 వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

'విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం'.. తీవ్రంగా బాధపడ్డా: ధర్మేంద్ర

నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగంతో అనుబంధం

నైతిక బాధ్యత వహిస్తూ పదవి నుంచి తప్పుకున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి

# దిగొచ్చిన కేంద్రం





## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ యూజీ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. నీట్ లీకేజీపై విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలు కొనసాగుతున్న సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల్లో కాక్రోచ్ జనతాపార్టీ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్‌గా పెట్టినట్లు సమాచారం. ఆ డిమాండ్ల నేపథ్యంలోనే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రాజీనామా అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తనకు వ్యక్తిగత ప్రతిష్ఠ కంటే విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు.

2

## 'మేం సాధించాం ఇది విద్యార్థుల విజయం'

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సీజేపీ హర్షం

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు

ప్రజాస్వామ్యం విజయమంటూ విపక్షాల స్పందన

2


## ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తున్నా

విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో ఇది తొలి అడుగు

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను స్వాగతించిన రాహుల్‌గాంధీ

దేశవ్యాప్తంగా విద్యార్థుల పోరాటం చూసి గర్విస్తున్నామని వెల్లడి





## ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరించేవారిని ఉపేక్షించబోం

స్మగ్లర్లతో చేతులు కలిపిన ఫారెస్ట్ అధికారి.. పవన్ కల్యాణ్ సీరియస్

కడప జిల్లాలో రూ.1.5 కోట్ల విలువైన ఎర్రచందనం దుంగల స్వాధీనం

స్మగ్లర్లకు సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అరెస్ట్

అధికారి పాత్రపై లోతైన విచారణకు ఉప ముఖ్యమంత్రి ఆదేశం

ప్రధాన సూత్రధారులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటుకు సూచన

# ఆగస్టు నుంచి సంజీవని



- సద్వినియోగం చేసుకోండి: సీఎం చంద్రబాబు
- ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్
- వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తామని హామీ
- గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని సీఎం విమర్శ
- పరదాలు కట్టకుండా ప్రజల మధ్యకు వస్తున్నానన్న చంద్రబాబు


అమరావతి

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'సంజీవని' పథకాన్ని ఆగస్టు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "మీ ఆరోగ్యం.. మీ బాధ్యత" అని ప్రజలకు పిలుపునిచ్చిన ఆయన, ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమం బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఆధునిక సాంకేతికతను జోడించి రూపొందించిన ఈ ప్రాజెక్టు విశిష్టతలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. విద్య, వైద్యంపైనే ప్రతి కుటుంబం అధికంగా ఖర్చు చేస్తున్న నేపథ్యంలో, ప్రజల ఆరోగ్య వివరాలు 6లో..



## విద్యార్థుల అన్ని డిమాండ్లకు కేంద్రం ఓకే

- ఆందోళనను విరమించిన సీజేపీ
- విద్యార్థులపై క్రమంగా కేసులు ఎత్తివేస్తామన్న ప్రభుత్వం
- ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ
- చర్చలు సఫలంతో ఆందోళన విరమించాలని సీజేపీ నిర్ణయం



## వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం!

- ప్రజా పరీక్షల బిల్లుకు మరింత పదును
- ఇకపై పేపర్ లీకైతే 10 ఏళ్ల జైలు, రూ.50 లక్షల జరిమానా!
- ప్రశ్నా పత్రాల లీక్, పరీక్షల్లో అక్రమ పద్ధతులు, మోసాలకు పాల్పడిన వారికి ఐదేళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల జైలుశిక్ష
- సర్వీస్ ప్రొవైడర్లపై జరిమానాను రూ. కోటి నుంచి రూ.5 కోట్లకు పెంపు

## జవాబుదారీతనానికి నిదర్శనం

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై జగన్ స్పందన

నీట్ లీకేజీపై కేంద్ర మంత్రి రాజీనామా చేశారని జగన్ వ్యాఖ్య

డీఎస్సీ అక్రమాలకు బాధ్యతగా లోకేశ్ కూడా వైదొలగాలని డిమాండ్

ఎన్డీఏ ప్రమాణాలను ఏపీలోనూ పాటించాలని సూచన

కొడుకును కాపాడుకుంటారా అంటూ సీఎంకు జగన్ ప్రశ్న



# సీజేపీ ఉద్యమంతో దిగొచ్చిన కేంద్రం

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ యూజీ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకల కు నైతిక బాధ్యత వహిస్తూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. నీట్ లీకేజీపై విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలు కొనసాగు తున్న సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల్లో కాక్రోచ్ జనతాపార్టీ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్‌గా పెట్టినట్లు సమాచారం. ఆ డిమాండ్ల నేపథ్యంలోనే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రాజీనామా అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తనకు వ్యక్తిగత ప్రతిష్ఠ కంటే విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు. గత పది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. దేశ యువత గందరగోళ పరిస్థితుల్లో చిక్కుకోకుండా చూడాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ చదువుపైనే దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. నీట్ వివాదాన్ని కొన్ని శక్తులు తమ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే అవకాశం ఇవ్వకూడదని పేర్కొన్నారు. దేశ ఐక్యత, యువత భవిష్యత్తు కాపాడటం అందరి బాధ్యత అని తన రాజీనామా లేఖలో వివరించారు.



తన రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ విద్యా రంగంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలతో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. బలమైన దేశానికి బలమైన విద్యా వ్యవస్థ పునాది అని తాను ఎప్పుడూ నమ్ముతానని చెప్పారు. నీట్ యూజీ పరీక్షలో అక్రమాలు బయటపడిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించిందని ప్రధాన్ తెలిపారు. దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, పరీక్షను రద్దు చేయడం, తిరిగి పరీక్ష నిర్వహణకు తేదీ ప్రకటించడం వంటి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

**'లక్షలాది మంది విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యం'**

నీట్ పరీక్షకు హాజరైన లక్షలాది మంది విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. పరీక్ష వివాదం కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థి నష్టపోకూడదనే ఉద్దేశంతో పనిచేశానని తెలిపారు. నీట్ ఫలితాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పలువురు విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించారని చెప్పారు. అయితే కొందరు బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

**పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు**

దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. పేపర్ లీక్‌లను నియంత్రించేందుకు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రం యోచిస్తోంది. ఇటీవల నీట్ వ్యవహారంపై దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఢిల్లీ జంతర్ మంతర్ సహా అనేక ప్రాంతాల్లో ఆందోళనలు కొనసాగాయి. విద్యార్థుల న్యాయం కోసం వివిధ సంఘాలు కూడా ఉద్యమించాయి.

**'వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్'**

నీట్ పరీక్ష నిర్వహణలో మార్పులు తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్షను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించే అంశంపై చర్యలు తీసుకుంటున్నట్లు ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. పరీక్షా విధానంలో పారదర్శకత పెంచడం, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఈ మార్పులు చేపడుతున్నట్లు చెప్పారు. రాజీనామా లేఖలో ప్రధాని నరేంద్ర మోదీకి ధర్మేంద్ర ప్రధాన్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు చెప్పారు. దేశ సేవ తన జీవితంలో అత్యంత ముఖ్యమైన బాధ్యత అని పేర్కొన్నారు.

# ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తున్నా

కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వాగతించారు. ప్రధాన్ రాజీనామాతో దేశ విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో తొలి అడుగు పడిందని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు చేసిన పోరాటాన్ని చూసి గర్విస్తున్నామని అన్నారు. వీధుల్లోకి వచ్చి పోరాడిన యువతకు, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు. కేంద్ర మంత్రి ప్రధాన్ రాజీనామా చేసినప్పటికీ, మరో రెండు డిమాండ్ మిగిలే ఉన్నాయని రాహుల్ అన్నారు. విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని, నిరసనకారులపై జరిగిన లాఠీఛార్జీపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు సమయం ఆసన్నమైందని రాహుల్‌గాంధీ అన్నారు.

"ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశ విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో కీలక ముందడుగు. ప్రజాస్వామ్యం, దేశ భవిష్యత్తు, రాజ్యాంగ పరిరక్షణ కోసం వీధుల్లోకి వచ్చి పోరాడిన ప్రతి విద్యార్థికి నా అభినందనలు. మిమ్మల్ని చూస్తుంటే నాకు ఎంతో గర్వంగా ఉంది. కేంద్రం చేతిలో దాడులు, అణచివేతకు గురవుతున్న రైతులు, కార్మికులు, పేదలు- ఇలా సమాజంలోని ప్రతి వర్గానికి ఇదొక సంకేతం. ఎదిరించి నిలబడటంలోనే ధైర్యం, విజ్ఞత ఉన్నాయి . భయపడకండి, ఈ ప్రభుత్వాన్ని సాగనంపుదాం. ఇంకా రెండు డిమాండ్లు నెరవేర్చాల్సి ఉంది. మొదటిది : విద్యార్థుల వైపు వేలు లెవనెత్తి, వారిని కొట్టిన ప్రతి ఒక్కరినీ బాధ్యులను చేయాలి. రెండోది : కనీస గౌరవంతో విద్యార్థులకు ప్రధాని మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలి."

**మోదీ ప్రభుత్వానికి మేలుకొలుపు**

ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సంక్షోభంలో ఉందని రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో నిరుద్యోగం సంక్షోభస్థాయికి చేరిందని పేర్కొన్నారు. ఒక దేశాన్ని, వ్యవస్థలను నడిపే తీరు ఇది కాదని విమర్శించారు. దేశంలో విద్యా వ్యవస్థ, మీడియా, సమాఖ్య వ్యవస్థలు గాడితప్పాయన్నారు. విద్యార్థుల ఆందోళనలు దేశంలో ఉన్న



తీవ్రమైన సంక్షోభానికి నిదర్శనమని, మోదీ ప్రభుత్వానికి ఇది ఒక మేలుకొలుపు అని పేర్కొన్నారు. ఈ సంక్షోభాలను పరిష్కరించే వరకు కాంగ్రెస్ ఆందోళన కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులపై జరిపిన అణిచివేతను సోమవారం పార్లమెంటులో ప్రశ్నిస్తామని అన్నారు. విద్యార్థులపై జరిగిన దాడులకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధ్యుడని ఆరోపించారు. అమిత్ షా వైఖరిని పార్లమెంటులో ప్రశ్నిస్తామని రాహుల్ స్పష్టం చేశారు.

**విద్యావ్యవస్థలోకి ఆర్ఎస్ఎస్**

"మన దేశ విద్యావ్యవస్థ గొప్పదని ప్రపంచమంతా పేరుంది. కానీ దీనిని క్రమంగా ప్రైవేటీకరణ చేస్తున్నారు. నిరుద్యోగం పెరగడంతో యువత ఆగ్రహంతో ఉన్నారు. అందుకే విద్యావ్యవస్థ ప్రక్షాళన జరగాలని యువత కోరుకుంటున్నారు. కానీ మన విద్యావ్యవస్థను ఆర్ఎస్ఎస్ ప్రభావితం చేస్తోంది. విద్యా వ్యవస్థలోకి ఆర్ఎస్ఎస్ దొడ్డిదారిన చొరబడి, చెరబట్టింది. అందుకే దేశ విద్యావ్యవస్థను ఆర్ఎస్ఎస్ కబంధహస్తాల నుంచి విముక్తం చేయాల్సిన అవసరం ఉంది. తాజాగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం, వీరి డిమాండ్లకు కేంద్రం ఒప్పుకోవడం అనేది విద్యార్థుల సాధించిన ఘనవిజయం" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**యువత దెబ్బకు కదిలిన అధికార పీఠం!**

బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ అధికార పీఠాన్ని యువత కదిలించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. విద్యావ్యవస్థను సరిదిద్దాలని కోరుతూ వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత చివరకు విజయం సాధించారని కొనియాడారు. ఈ అవినీతి ప్రభుత్వం కారణంగా తమ బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రులకు ఇది గొప్ప ఊరట అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోదీ యువతరానికి క్షమాపణలు చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు.

**మా డిమాండ్లకు లిఖితపూర్వక హామీ ఇవ్వాల్సిందే!**

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత, కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) శనివారం కీలక వ్యాఖ్యలు చేసింది. తమ మూడు డిమాండ్లను తీరుస్తామని లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే ఈ రోజు సాయంత్రం 6 గంటలకు కొవ్వొత్తుల ప్రదర్శన (క్యాండిల్ మార్చ్) నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఆ మూడు డిమాండ్లు ఏమిటంటే, 1. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం (ఇది పూర్తయ్యింది.) 2. బలవన్మరణానికి పాల్పడిన నీట్ అభ్యర్థుల కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం చెల్లించాలి. 3. నిరసనకారులపై నమోదైన ఎఫ్?ఐఆర్?లు తక్షణం ఉపసంహరించుకోవాలి. ఈ మూడు డిమాండ్లను తీరుస్తామని లిఖితపూర్వకంగా అంగీకరిస్తే, తాము ఇళ్లకు వెళ్లిపోతామని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రంకా పేర్కొన్నారు. ఇక ?కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం అనేది ఒక సాధారణ మానవుడు సాధించిన విజయంగా సీజేపీ ప్రతినిధి అశుతోష్ రంకా అభివర్ణించారు. నీట్ పేపర్ లీకేజీపై విద్యార్థుల నిరసనలు తార స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. దేశ యువత అయోమయ వలయంలో చిక్కుకోకుండా ఉండేందుకు, విద్యార్థుల విస్తృత ప్రయోజనాలను కాపాడేందుకు రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కాగా, ఇది యువత సాధించిన విజయమని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు.

# వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం!

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ దుమారం కొనసాగుతున్న వేళ, పరీక్షల అక్రమాలకు పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవడం కోసం కేంద్రం సిద్ధమైంది. పబ్లిక్ ఎగ్జామ్స్ (అక్రమ పద్ధతుల నివారణ) సవరణ బిల్లు-2026ను కేంద్రం రెడీ చేసింది. ఇప్పటికే కేబినెట్ ఆమోదించిన చట్ట సవరణ ముసాయిదా బిల్లును సోమవారమే పార్లమెంటు ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ బిల్లు ప్రకారం, పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించారు. జరిమానాను రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేశారు. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను రూ.1కోటి నుంచి రూ.5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చారు. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదనలు చేశారు. ఒక వేళ నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 కోట్ల వరకు జరిమానా విధించను న్నారు. వ్యవస్థీకృత పరీక్షా కుంభకోణాలకు సంబంధించి శిక్ష, జరిమానాల్లో కూడా కేంద్రం మార్పులు ప్రతిపాదించింది. కనీస శిక్షను 5 ఏళ్ల నుంచి 7 ఏళ్లకు, కనీస జరిమానాను రూ.1కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచింది. పరీక్షా కుంభకోణాలపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా టాస్క్ ఫోర్స్ మొత్తం దర్యాప్తును 2 నెలల్లోపు పూర్తి చేసేలా మార్పులు ప్రతిపాదించింది. అంతేకాదు ఇందులో నేరానికి పాల్పడిన సంస్థల ఆస్తుల జప్తు అంశాన్నీ చేర్చింది. ప్రశ్నాపత్రాలు లీక్ చేయడం, ఓఎంఆర్



లను తారుమారు చేయడం, నకిలీ వెబ్?సైట్లు సృష్టించడం, ఫేక్ అడ్మిట్ కార్డులు జారీ చేయడం మొదలైన 15 అక్రమ కార్యకలాపాలకు తాజా బిల్లు వర్తింపజేస్తున్నట్లు సమాచారం.

**ఫాస్ట్ ట్రాక్ కోర్టులు**

రోజువారీ విచారణలు జరపడానికి ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు బిల్లులో పేర్కొంది. ఛార్జ్ షీట్ దాఖలైన 3 నెలల్లోపు విచారణ ప్రక్రియను పూర్తి చేసేలా నిబంధన పెట్టింది. ప్రతిపాదిత సవరణ చట్టం అమలులోకి రాకముందే పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టులకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించే అధికారాన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కల్పించింది. ఫాస్ట్-ట్రాక్ కోర్టు తీర్పులపై దాఖలయ్యే అప్పీళ్లను హైకోర్టుకు చెందిన ఇద్దరు న్యాయమూర్తుల డివిజన్ బెంచ్ విచారించాలని ప్రతిపాదించింది. వీలైనంత వరకు 3 నెలల్లోపు అప్పీళ్లపై నిర్ణయం తీసుకునేలా నిబంధన పెట్టింది. చట్ట సవరణ బిల్లును సోమవారం పార్లమెంటు ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రస్తుతమున్న చట్టం ఏం చెబుతోంది?**

పరీక్ష పేపర్ల లీకేజీ, చీటింగ్ నేరాలకు పాల్పడిన వారికి ముడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించవచ్చు. సంఘటిత నేరానికి పాల్పడిన ముఠాలకు, సంస్థల సభ్యులకు 5ఏళ్ల నుంచి 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.1 కోటి జరిమానా వేసే అవకాశం ఉంది. ఈ చట్టం యూపీఎస్?సీ, ఎస్?ఎస్?సీలతోపాటు, నీట్?-యూజీ, జేఈఈ, సీయూఈటీ పరీక్షలకు వర్తిస్తుంది.

**ఉద్యోగుల తొలగింపు**

నీట్ ఆందోళనల నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో నీట్-యూజీ (2026) ప్రశ్నపత్రం లీకేజి వివాదానికి సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లోని 47 మంది సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగించారు. వీరిలో కొందరిపై చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోనున్నట్టు అధికారులు తెలిపారు. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషీని పంచాయతీరాజ్ శాఖకు బదిలీ చేసిన నేపథ్యంలోనే ఈ పరిణామం జరగడం గమనార్హం. దీంతోపాటు ఎన్టీఏ అనుసరిస్తున్న ఔట్‌సోర్సింగ్ విధానంలో మార్పులు చేసి, పేపర్ లీకేజికి వీలు లేకుండా చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

## మేం సాధించాం.. ఇది విద్యార్థుల విజయం

నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై చేపట్టిన విద్యార్థుల ఆందోళనలతో దిగొచ్చిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. మరోవైపు ప్రధాన్ రాజీనామాపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) హర్షం వ్యక్తం చేసింది. ఇది విద్యార్థుల విజయమని, ప్రజాస్వామ్యం అంటే ఇదేనని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మేం దీన్ని సాధించాం. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఇదే మొదటి రాజీమానా. మనం భయపడకుండా, ఈ ప్రభుత్వానికి తలొగ్గకపోతే ఎవరి చేతనైనా రాజీనామా చేయించగలమనేదానికి ఇదే నిదర్శనం. శాంతియుతంగా చేసే ఏ ఆందోళనతో అయినా లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. ఈ విషయాన్ని మహాత్మ గాంధీ నుంచి నేర్చుకున్నా. ఈ దేశ యువత శాంతియుత నిరసనలు వృథాగా పోలేదు. విద్యార్థుల పోరాటం ఫలితానిచ్చింది. వారి సత్తా ఏంటో తెలిసింది. ఇది విద్యార్థుల విజయం. ప్రజాస్వామ్యం అంటే ఇదే' అని దీప్కే అన్నారు.

**'మిగిలిన డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమం ఆగదు'**

అయితే తమకు రాజకీయాలు అవసరం లేదని దీప్కే అన్నారు. తమ తీసుకొచ్చిన మూడు డిమాండ్లల్లో ఒకటి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనా చేశారని, మిగిలిన రెండు నెరవేరే వరకు వేచి చూస్తామని తెలిపారు. విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులు పూర్తిగా ఎత్తివేయాలని, ఆత్మహత్య చేసుకున్న వారికి పరిహారం వచ్చే వరకు ఈ ఉద్యమం ఆగదని వెల్లడించారు. శనివారం సాయంత్రం 6.30 గంటలకు కొవ్వొత్తులతో ర్యాలీ చేద్దామని సీజేపీ నేతలు యువతకు పిలుపునిచ్చారు.

**స్పందించిన సోనమ్ వాంగ్‌చుక్**

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ చుక్ స్పందిస్తూ, ఇది నేరుగా ప్రజల నుంచి ఉద్భవించిన ప్రజాస్వామ్య విజయమని అన్నారు. భయాన్ని వీడినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. సీజేపీ, జెన్‌జీకి అభినందనలు తెలిపుతూ ఎక్స్?లో పోస్ట్ చేశారు. జవాబుదారీతనం నుంచి ఇప్పుడు సంస్కరణల దిశగా మారిందని అన్నారు.

**ఇది మోదీ మొండితనానికి పరాజయం : ఖర్గే**

మరోవైపు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామపై కాంగ్రెస్ కూడా స్పందించింది. ఇది ప్రజాస్వామ్య విజయమని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్?లో పోస్ట్ చేశారు. విద్యా వ్యవస్థను సరిదిద్దడం కోసం విద్యార్థులు ధైర్యంగా పోరాడారని అన్నారు. ఇది సత్యం సాధించిన విజయమని, ప్రధాని మోదీ మొండితన ఎదుర్కొన్న పరాజయమని అన్నారు. ఇప్పుడు యువతకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాల్సిన వంతు వచ్చిందని, వారిపై లాఠీలు, దండాలు, పెల్లెట్? గన్?లను ప్రయోగించిన వారిపై కఠని చర్యలు తీసుకోవాల్సి బాధ్యత కూడా ఆయనదే అని అన్నారు. విద్యాశాఖ మంత్రి రాజీమానాతో ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం నుంచి నిరవధికంగా తప్పించుకోలేమని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అన్నారు. విద్యా రంగంలో పారదర్శక సంస్కరణలు, సంస్థాగత బాధ్యత ఉండాలని పిలుపునిచ్చారు.

**ప్రజాస్వామ్యం, యువత విజయం : కేజ్రీవాల్**

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ఆమ్ ఆద్మీపార్టీ స్వాగతించింది. ఇది విద్యార్థులు, యువత, ప్రజాస్వామానికి లభించిన విజయమని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ప్రభుత్వం ప్రజల వాణిని వినాలని, పేపర్ లీక్‌లను నివారించడానికి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు ఎక్స్?లో వీడియో పోస్ట్ చేశారు. యువత ఉద్యమం కారణంగానే మంత్రి రాజీనామాను ప్రభుత్వం అంగీకరించాల్సి వచ్చిందని ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ అన్నారు. పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ ఉద్యమం ఇప్పుడు ఉద్యోగాల కల్పనకు కూడా విస్తరిస్తుందని, ప్రతి తప్పుకు జవాబుదారీతనం ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యార్థుల అన్ని డిమాండ్లకు కేంద్రం ఓకే

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై శనివారం కేంద్రం, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) మధ్య జరిగిన చర్చలు ఎట్టకేలకు సఫలమయ్యాయి. సీజేపీ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. విద్యార్థులపై పెట్టిన కేసులను క్రమంగా ఎత్తివేస్తామని కేంద్ర



మంత్రి జేపీ నడ్డా ప్రకటించారు. ఢిల్లీ, మిగతా రాష్ట్రాల్లో నమోదైన కేసులు ఎత్తివేస్తామని, భవిష్యత్తులోనూ ఎవరినీ కేసులతో వేధించబోమని స్పష్టం చేశారు. అలాగే, బాధిత కుటుంబాలకు పరిహారంపై చర్చించామని, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో పరీక్షల నిర్వహణ విషయంలో సీజేపీతో చర్చిస్తామని వెల్లడించారు. ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో కేంద్రం, సీజేపీ మధ్య జరిగిన మూడో విడత చర్చల్లో కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్రసింగ్, సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా పాల్గొన్నారు. సుదీర్ఘ చర్చల అనంతరం సమావేశ వివరాలను సంయుక్తంగా మీడియాకు వెల్లడించారు.

"నాలుగు పాయింట్ల ప్రధాన సారాంశం ఏమిటంటే నిరసనకారులపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. ఒకవేళ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఉంటే వాటిని ఉపసంహరించుకోవాలి. ఈ కేసులు ఢిల్లీ పోలీసుల ద్వారా నమోదైనా లేదా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ నమోదైనా సరే ఆ ఎఫ్ఐఆర్ కాపీలను మేము వారికి అందిస్తాం. నిరసనల సమయంలో ఆందోళనకారులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడానికి, వారిపై ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోకుండా ఉండటానికి ప్రభుత్వం అంగీకరించింది. భవిష్యత్తులో కూడా ఆందోళనల నిర్వాహకులు, నిరసనకారులపై ఈ కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి కేసులు నమోదు చేయకూడదని మేము అంగీకరించాం. వారు ప్రస్తావించిన రెండో అంశం పరిహారానికి సంబంధించినది. ఈ పరిహారం చెల్లింపుపై ప్రభుత్వం తన వైఖరిని చాలా స్పష్టంగా తెలియజేసింది. నిబంధనలు లోబడి సాధ్యమైనంత పరిహారాన్ని అందిస్తాం."

**'ఆందోళనకారులు తిరిగి ఇళ్లకు వెళ్లిపోండి'**

మరోవైపు, చర్చలు సఫలం కావడంతో ఆందోళన విరమిస్తున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించింది. కేంద్రం తమ డిమాండ్లు నెరవేరుస్తామని మంగళవారం నాటికి గ్యారంటీ ఇస్తామని ప్రకటించడంతో ఆందోళనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోశ్? రంకా ప్రకటించారు. మరోవైపు, తమ ఐదు సూత్రాల డిమాండ్ల పత్రాన్ని ప్రభుత్వానికి సీజేపీ ప్రతినిధులు సమర్పించారు. నాలుగు వారాల తర్వాత తదుపరి విడత చర్చలు జరపనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సీజేపీ ప్రతినిధి అశుతోశ్? రాంకా మాట్లాడారు. "మేము నీట్ బాధితుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం డిమాండ్ చేశాం. అందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఇది కాకుండా విద్యా, పరీక్షా సంస్కరణల గురించి ప్రస్తావిస్తూ ఐదు సూత్రాల డిమాండ్ల పత్రాన్ని కూడా ప్రభుత్వం ముందు ఉంచాం. ఆ డిమాండ్ల పత్రం గురించి సుమారు నాలుగు వారాల్లో మేం ప్రభుత్వాన్ని మళ్లీ కలుస్తాం. డిమాండ్లకు అంగీకారం లభించింది కాబట్టి నిరసనకారులు వెంటనే తమ ఇళ్లకు తిరిగి వెళ్లాలని మేం కోరుతున్నాం" అని అశుతోశ్? పేర్కొన్నారు.

**కేసుల ఉపసంహరణపై ప్రభుత్వ హామీ**

ఇదిలా ఉండగా, సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, "కేవలం ఢిల్లీలోనే కాకుండా, ఇతర రాష్ట్రాలన్నింటిలోనూ నిరసనకారులపై దాఖలైన అన్ని ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకోవాలన్నది మా రెండో డిమాండ్. ప్రభుత్వం ఆ డిమాండ్‌ను కూడా అంగీకరించింది. అంతేకాకుండా, ఉపసంహరణ త్వరలోనే జరుగుతుంది. దాఖలైన అన్ని ఎఫ్ఐఆర్‌ల కాపీలను పంచుకుంటామని ప్రభుత్వం మాకు హామీ ఇచ్చింది. మాకు అందిన చివరి సమాచారం ప్రకారం, ఢిల్లీలో 15 నుంచి 20 ఎఫ్ఐఆర్‌లు దాఖలయ్యాయి. ఏది ఏమైనా ఉపసంహరణ త్వరలోనే జరుగుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చింది" అని ఆయన పేర్కొన్నారు.

**'ప్రజల హక్కుల రక్షిణ భద్రతా దళాలపై ఉంది'**

ఇదిలా ఉండగా, ఢిల్లీలో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనల గురించి తమకు తెలుసని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ ప్రతినిధి స్టెఫాన్? దుజారిక్ పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలపాలనుకునే వారిని ఎటువంటి వేధింపులు, అరెస్టులు లేదా గాయాల భయం లేకుండా అనుమతించడం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. ఎక్కడైనా సరే, ప్రజల శాంతియుత నిరసన హక్కులను రక్షించాల్సిన బాధ్యత అక్కడి భద్రతా దళాలపై ఉందని పేర్కొన్నారు.

# భక్తజన సంద్రం అయిన ఉపమాక క్షేత్రం





- గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయం
- శ్రీవారి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు
- గిరి ప్రదక్షిణలో పాల్గొన్న వేలాది మంది భక్తులు

**నక్కపల్లి, పెన్ సత్తా, జులై 25:** ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రాచీన పుణ్యక్షేత్రంగా గుర్తింపు పొందిన నక్కపల్లి మండలం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రం లో భక్త జనకోటి గోవింద నామస్మరణతో మారుమూగింది. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం ఉదయం నుంచి భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారు జామున గరుడాద్రి పర్వతంపై వేంచేసి ఉన్న స్వామివారి నిజరూపానికి ఆలయ అర్చకుల బృందం తొలి పంచామృతాభిషేకాలు నిర్వహించి ధూప, దీప నైవేద్య నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు.



కొండ దిగువనున్న ఆలయంలో క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి, ఉభయ దేవేరులతో కూడిన శ్రీవారి ఉత్సవ మూర్తులను పట్టు పీతాంబరాలతో అలంకరించి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అనేక ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు స్వామివారి సర్వదర్శనానికి అనుమతించారు. దీంతో ఆలయం లోపల, బయట ఉన్న క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. ధ్వజస్తంభం వద్ద మహిళలు ఏకాదశి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గరుడాద్రి పర్వతం మెట్ల మార్గం, కొండ దిగువన ఆలయంలో

భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగింది. సాయంత్రం స్థానిక శ్రీనివాస భజన మండలి ఆధ్వర్యంలో గరుడాద్రి పర్వతం చుట్టూ గోవింద నామస్మరణతో వేలాదిమంది భక్తులు గిరి ప్రదక్షిణ చేశారు. స్వామి వారి ఆలయం వద్ద భక్తులకు ఆలయ అధికారులు ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నక్కపల్లి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



# పాండురంగస్వామి దేవస్థానం పాలక మండలి ప్రమాణ స్వీకారం







**ముఖ్య అతిథిగా హాజరైన హోంమంత్రి అనిత**

**నక్కపల్లి పెన్ సత్తా, జులై 25:** పాయకరావుపేటలోని ప్రసిద్ధ శ్రీ పాండురంగస్వామి దేవస్థానం పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై ట్రస్టు బోర్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పాయకరావుపేట లక్ష్మి థియేటర్ నుంచి శ్రీ పాండురంగస్వామి ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో హోంమంత్రి అనితతో పాటు పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కోప్పిశెట్టి వెంకటేష్, తో పాటు నాలుగు మండలాల కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మార్గమధ్యలో పట్టణ ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించగా, మహిళలు హారతులతో స్వాగతం తెలిపారు. అనంతరం హోంమంత్రి అనిత శ్రీ పాండురంగస్వామి వారిని దర్శించుకుని అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు మంత్రికి వేద ఆశీర్వచనం అందించారు.

తదుపరి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని హోంమంత్రి నిర్వహించారు. మజ్జూరి నారాయణరావు ట్రస్టు బోర్డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయగా, మరో 11 మంది సభ్యులు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, పాండురంగస్వామి ఆశీస్సులు నూతన పాలక మండలిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వంలో సమర్థులకు బాధ్యతలు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల అనంతరం అభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, మెయిన్ రోడ్డును కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. గోదావరి జలాలు అనకాపల్లి జిల్లాకు చేరుతున్నాయని, పాయకరావుపేటలో నిర్వహించే జలహారతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ స్థాయిలో అత్యాధునికంగా నిర్మించబడిందని, ఆ విమానాశ్రయాన్ని త్వరలో ప్రధానమంత్రి ప్రారంభించనున్నారని చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

ఉత్తరాంధ్ర ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఇతర ప్రాంతాల నుంచి వలసలు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఒకవైపు పరిశ్రమలు, మరోవైపు దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు ఉండటంతో ఈ ప్రాంతానికి మరింత అభివృద్ధి అవకాశాలు ఉన్నాయని హోంమంత్రి అనిత తెలిపారు.








# ప్రమాద రహిత రవాణా భద్రతా వారోత్సవాలు ప్రారంభం



**రాజమహేంద్రవరం, పెన్ సత్తా, జులై 25::** ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రమాద రహిత రవాణా లక్ష్యంగా ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రతా వారోత్సవాలు--2026 శనివారం స్థానిక డిపోలో ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈనెల 25 నుంచి 31 వరకు నిర్వహించనున్న వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం స్థానిక డిపో గ్యారేజీలో శనివారం డిపో మేనేజర్ కె. మాధవ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సబ్-ఇన్‌స్పెక్టర్ డి. రామ్‌కుమార్ మాట్లాడుతూ, రహదారి భద్రతపై అవగాహన పెంచేందుకు భద్రతా వారోత్సవాలు ఉపయోగకరమని, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చునన్నారు.
ముఖ్య అతిథి డీపీటీఓ వై.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రమాద రహిత డ్రైవింగ్‌లో ఏపీఎస్ఆర్టీసీ డ్రైవరులు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. "సున్నా ప్రమాదాలే లక్ష్యం" అనే సంకల్పంతో ప్రతి డ్రైవర్ బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. డిపో మేనేజర్ కె. మాధవ్ మాట్లాడుతూ, భద్రతా ప్రమాణాలను ప్రతి ఉద్యోగి విధిగా పాటించా లని, ప్రయాణికుల భద్రతే సంస్థకు ప్రాధాన్యమని తెలిపారు. తరువాత ప్రతిజ్ఞ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఎం. అజయ్‌బాబు, ఏఎంఎఫ్ మూర్తి, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు, కండక్టర్లు, ట్రాఫిక్ సిబ్బంది, గ్యారేజీ సిబ్బంది, యూనియన్, అసోసియేషన్ నాయకులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ తీరును నిరసిస్తూ కాంగ్రెస్ నిరాహార దీక్ష

**రాజమహేంద్రవరం పెన్ సత్తా, జులై 25:** ఎఐసిసి ఆదేశాల మేరకు పిసిసి



అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి సూచనలతో ఢిల్లీలో జరుగుతున్న విద్యార్థుల పోరాటానికి మద్దతుగా నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. స్థానిక గోకవరం బస్టాండ్ గాంధీ విగ్రహం వద్ద శిబిరం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అమర్ జహా బేగం, కాంగ్రెస్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, రాజమండ్రి పార్లమెంట్ కో ఆర్డినేటర్ టీకే విశ్వేశ్వరరెడ్డి, కాంగ్రెస్ నిడదవోలు కో ఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర, మద్ధతుగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అల్లు బాబీ మాట్లాడారు. విద్యార్థుల పరీక్షలను కూడా సమర్ధవంతంగా నిర్వహించలేని దుస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రధాని మోదీ పాలనలో 152 సార్లు ఎన్‌టిఎ ఆధ్వర్యంలో జరిగిన ప్రశ్నా పత్రాలు లీకయ్యాయని, దాంతో లక్షలాది మంది విద్యార్థుల భవితవ్యం రోడ్డున పడిందని ఆందోళన వ్యక్తం చేసారు. విద్యార్థులకు మద్ధతుగా ఢిల్లీలో ఆందోళన చేపట్టిన లోక్‌సభా పక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీని కూడా పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేసారని మండిపడ్డారు. విద్యార్థుల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తుందన్నారు. కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో పాటు ఎన్‌టిఎను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని వారి కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేలా కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ పనితీరు ఉందని మండిపడ్డారు. అల్లు బాబీ మాట్లాడుతూ, కేంద్ర పాలకుల తీరు దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోతా శారద, తాడి సూరిబాబు, తాడాల కొండరాజు, యేసు, సాకా పుల్లారావు, డాక్టర్ యాళ్ల వీరభద్రరావు, శ్రీనివాస్ వడియార్, సింధియారాణి, ఆలీ, కిశోర్‌కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్య పంటలతో ఆరోగ్యం, ఆర్థిక పరిపుష్టి

### రైతు శిక్షణా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు.

### జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, డా.చల్లా

**గోకవరం పెన్ సత్తా, జులై 25:** -ప్రస్తుత ఎల్ నీనో పరిస్థితుల దృష్ట్యా సార్వాలో వరి పంట బదులు రైతులు చిరుధాన్యపు పంటనుసాగు చేస్తే, నాణ్యమైన, పోషక విలువలున్న చిరుధాన్యంలను ఉత్పత్తి చేసుకోవడమే కాకుండా, విలువ ఆధారిత ఉత్పత్తులు మార్కెటింగ్ చేసుకొని ఆర్థికంగా పరిపుష్టి కలుగుతుందని. తూర్పు గోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, డా.చల్లా వెంకట నరసింహరావు రైతులకు సూచించారు. శనివారం గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామంలో జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా చిరుధాన్యాల పంటల మేళా అనే అంశం పై జరిగిన రైతు శిక్షణా కార్యక్రమంనకు ఆయన అధ్యక్షత వహించగా, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, నీటి సంఘం అధ్యక్షులు మండిగ బాలాజీ, ప్రధాన శాస్త్రవేత్త డా.మానుకొండ శ్రీనివాస్, రాజమండ్రి రూరల్ ఎ డి ఎ శశిబిందు, జిల్లా వనరుల కేంద్రం ఎ డి ఎ ఎస్. జయరామలక్ష్మి, గోకవరం వ్యవసాయ అధికారిణి రాజరాజేశ్వరి, ఉద్యాన శాఖ అధికారిణి రిని, విఎఎ లు, అభ్యుదయ రైతులు అప్పలస్వామి పాల్గొన్నా ఈ ఎరువాక కర్యక్రమంలో డా.నరసింహరావు మాట్లాడుతూ, వరి కి బదులు రాగి, కొర్ర వంటి చిరుధాన్యాలు వేసుకొంటే, లాభదాయకంగా ఉంటుందనీ, పెట్టుబడి వ్యయము తక్కువనీ, చీడపీడల తాకిడి తక్కువగా ఉండి, పోషక విలువలున్న చిరు ధాన్యపు పంటను ఉత్పత్తి చేసు కోవచ్చున్నారు. ఒక ఎకరా వరికి కావలసిన నీటితో ఐదు ఎకరాల చోడి పంట సాగు చేయవచ్చని తెలిపారు. ప్రధాన శాస్త్రవేత్త డా. మానుకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ తక్కువ తడులతో, ఎరువులతో ఆరోగ్యమైన పంటను తీసుకోవచ్చున్నారు. తొలిదశలో కలుపునివారణ, సమతుల్యమైన ఎరువులను వాడుతూ, కేవలం 2, 3 తడులతో పంటను తీసుకోవచ్చున్నారు. కేవలం 70 - 85 రోజుల్లో వేసవి పంటగా పండిస్తే, ఎకరకు నికరాదాయం రు.20,000/- వరకూ పొందవచ్చున్నారు. జిల్లా వనరుల కేంద్రం ఎ డి ఎ జయరామలక్ష్మి మాట్లాడుతూ, తూర్పుగోదావరి జిల్లాలో రాగి, కొర్రవంటి పంటల పట్ల రైతుల్లో అవగాహన కల్పించి, ప్రోత్సహిస్తున్నామన్నారు. నెమ్మదిగా కొంత విస్తీర్ణం చిరుధాన్యాల సాగుకు ఈ సంవత్సరం కేటాయిస్తామన్నారు. డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు హాజరు అయ్యి ప్రకృతి సాగు మీద సూచనలు ఇచ్చారు తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారులు చేపట్టిన శిక్షణ కార్యక్రమం పట్ల రైతులు హర్షం వెలిబుచ్చారు.
డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు హాజరు అయ్యి ప్రకృతి సాగు మీద సూచనలు ఇచ్చారు


# గోవింద నామస్మరణతో మారు మ్రోగిన సంజీవని కొండ.





- వైభవంగా శ్రీ భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామి గిరిప్రదక్షిణ.
- జెండా ఊపి గిరి ప్రదక్షణను ప్రారంభించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల.
- వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులు.





**పెన్ సత్తా, జులై 25:** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ బోనంగి సంజీవని కొండపై వెలసిన శ్రీ భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామి ప్రాంగణం శనివారం గోవింద నామస్మరణతో మారు మ్రోగింది. గత ఏడాది నుండి ఆనవాయిగా ప్రారంభమైన గిరి ప్రదర్శనకు ఈ సంవత్సరం కూడా వేలాది మంది భక్తులు రెట్టింపు సంఖ్యలో రావడంతో ఆలయం చుట్టూ ఉండే రహదారులు కిక్కిరి సాయి. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని గిరి ప్రదక్షణను జండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే, మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధ రావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా, మోటూరు సన్యాసినాయుడు, దుల్ల రామానాయుడు, కన్నూరు వెంకటరమణ, వెన్నెల నరసింహారావు తదితర నాయకులు స్వామివారిని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. కాగా స్వామి వారు వెలిసిన సంజీవిని గిరి చుట్టూ సుమారు 6 కిలోమీటర్ల గిరి ప్రదక్షణలో ఉత్సవ విగ్రహాలు ముందుకు కదులుతుండగా అశేష భక్తజన సందోహం గోవిందా గోవిందా అంటూ నినాదాలు చేస్తూ భక్తి పారవసంతో మునిగిపోయారు. కాలినడకన పాద రక్షకులు వేసుకోకుండా భక్తులు భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. దారి పొడువున భక్తులకు దాతలు తాగునీరు, మజ్జిగ, శీతల పానీయాలను అందజేశారు. గిరి ప్రదక్షణ అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక శాశ్వత కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గిరి ప్రదక్షణకు ఎలాంటి అంతరాయం కలగకుండా పరవాడ సీఐ లంకా భాస్కరరావు భారీ బందోబస్తు నిర్వహించారు. ట్రాఫిక్కును నియంత్రించి భక్తుల గిరిప్రదక్షిణకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నారు. గిరి ప్రదక్షణకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు, సహకరించిన పోలీసు శాఖకు, ప్రజా ప్రతినిధులకు, ఎమ్మెల్యే పంచకర్లకు ఆలయ కమిటీ చైర్మన్ బుగుడి రామ గోవిందరావు, తాజా మాజీ సర్పంచ్ బొద్దపు శ్రీను వాసు కాసులు, కమిటీ సభ్యులు, ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.










## పరవాడ గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం కి నోటీసు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ శేష సాయి శైలజ.



**పెన్ సత్తా, జులై 25:** అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మెగా పేరెంట్స్ సమావేశాన్ని తూతూ మంత్రంగా నిర్వహించారని, సమావేశానికి వచ్చిన తల్లిదండ్రులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని, కనీసం తాగునీటి వసతి కూడా కల్పించలేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సరిగ్గా నిర్వహించడం లేదని, తగినంత తాగు నీరు కూడా అందుబాటులో ఉంచడం లేదని, మొరుగుదొడ్లు నీళ్లు లేక కొంపకొడుతున్నాయని ఇలా అనేక సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రులు మెగా పేరెంట్స్ సమావేశంలో పాఠశాల సిబ్బందిని నిలదీశారు. విద్యార్థుల తల్లిదండ్రులు లేవనెత్తన సమస్యలపై వివిధ దినపత్రికల్లో కథనాలు రావడంతో జిల్లా విద్యాశాఖ చర్యలకు ఉపక్రమించింది. శనివారం మండల విద్యాశాఖ అధికారిని శేష సాయి శైలజ పాఠశాలలో పర్యటించారు. హెచ్ఎం కు పాఠశాల సిబ్బందికి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నోటీసు జారీ చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులు లేపనెత్తిన సమస్యలపై వివరణ కోరారు. మెగా పేరెంట్స్ సమావేశాన్ని తూతూ మంత్రంగా నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని పాఠశాల సిబ్బందిని హెచ్చరించారు. పాఠశాలలో ఉన్న సమస్యలపై తమ దృష్టికి ఎందుకు తీసుకు రాలేదని ప్రశ్నించారు. పాఠశాలలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు.ు



From
The MANDAL EDUCATIONAL OFFICER,
MP, PARAWADA
**ANAKAPALLI DISTRICT, ANDHRA PRADESH**

TO
The Headmistress & St
Z.P.G.H.S, Parawada,
Anakapalli Dist.

**MEMORANDUM / SHOW CAUSE NOTICE**

**Rc. No.Spl / MEO PVD / 2026** **Date:** 25.07.2026

**Sub:**

School Education – ZPGHS (Girls), Paravada – Mega Parents' Meeting cond 24.07.2026 – Public dissatisfaction regarding lack of basic amenities, Midday Meal i non-conduction of outdoor meeting – Written Explanation called for – Reg.

**Ref:**

1. Press report published in *Public View Daily* newspaper dated 25.07.2026.
2. Reports received regarding public/parental dissatisfaction during the Mega Meeting.

**NOTICE**

It has come to the notice of the undersigned through local news reports and complaints from pa the **Mega Parents–Teacher Meeting** organized at ZP High School (Girls), Paravada on **24. was not conducted in accordance with the prescribed department guidelines, causi inconvenience to visiting parents and bringing disrepute to the department.

**The following lapses have been reported:**

1. **Failure to Provide Necessary Arrangements:** Despite explicit directives to organize outdoor meeting with proper shade, tent, and seating, no such arrangements (tents/chairs) w The meeting was restricted to classrooms, forcing many parents to stand or face overcrowding
2. **Deficiencies in Drinking Water & Basic Amenities:** Parents reported a severe lack of sa water facilities during the meeting, causing distress in the hot weather.
3. **Lapses in Sanitation & Maintenance:** Serious complaints were raised regarding unhyg conditions, foul odor, and poor sanitation on the school premises.
4. **Dissatisfaction over Midday Meals (MDM):** Parents expressed strong resentment re quality and hygiene of the Midday Meals served to students, forcing parents to send lunch home.

### **ACTION REQUIRED**

Therefore, the **Headmaster / Headmistress, ZPGHS (Girls), Paravada** is hereby directed detailed **written explanation** addressing each of the above points within **24 hours** this notice.

Failure to submit a satisfactory response within the stipulated time will result in further ac action as per rules.

Received copy
S Nagalakshmi
25/7/26

Mandal Educational Officer,
PARAWADA MANDAL
Anakapalli District

**Copy submitted to:**
1. The Deputy Educational Officer, Yelamanchili Division
2. The District School Educational Officer, Anakapalli
3. The Regional Joint Director of School Education, Visakhapatnam for favor of informa

## నీట్ విద్యార్థులపై లాటి ఛార్జ్ దౌర్జన్యం.

కాంగ్రెస్ నాయకులు కొవ్వొత్తుల తో నిరసన...




**పెన్ సత్తా, జులై 25:** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నీట్ విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ దౌర్జన్యం అని అలాగే నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్ వ్యవహారం ప్రభుత్వం తక్షణ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ చోడవరం అంబేద్కర్ విగ్రహం వద్ద కామిరెడ్డి పాత్రునాయుడు అధ్యక్షతన కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో చోడవరం కాంగ్రెస్ కార్యకర్తలు మద్దు, సాయి, గణేష్,కడలి జగదీష్, గూనూరు వెంకటరావు,దూది లోకేష్ తదితరులు పాల్గొన్నారు

# చోడవరం మినర్వా పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ








**పెన్ సత్తా, జులై 25::** చోడవరం మినర్వా పాఠశాలలో విద్యార్థి నాయకత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇన్వెస్టిచర్ సెరిమనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చోడవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పల రాజు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థి నాయకులుగా ఎన్నికైన వారికి బ్యాడ్జీలు అలంకరించి, నాయకత్వ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా సి.ఐ. అప్పల రాజు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యలోనే కాకుండా విలువలు, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాణ శిల్పులని పేర్కొన్నారు.

పాఠశాల ప్రిన్సిపాల్ సూర్యకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మినర్వా విద్యాసంస్థల వ్యవస్థాపకులు డి.వి.ఎస్. రాజు (రమేష్) , డైరెక్టర్ అవినాష్ , రత్న ఫంక్షన్ హాల్ అధినేత రాజా విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

ఏ సి ఓ సాయి దుర్గ , లైజన్ ఆఫీసర్లు శ్రీ ప్రమోద్ వర్మ , గోవింద్ , అలాగే పీ.ఈ.టీ. గోవింద్ పర్యవేక్షణలో విద్యార్థుల ఆకట్టుకునే పరేడ్ నిర్వహించబడింది.

తల్లిదండ్రుల తరఫున దొడ్డి అరుణకుమారి మాట్లాడుతూ, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న మినర్వా యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు సిబ్బందిని అభినందించారు.

చివరగా శరగడం సముద్రిక వందన సమర్పణ చేయగా, కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# సాగునీటికి ఇబ్బంది లేకుండా అందించేటందుకు చర్యలు తీసుకుంటున్నాం

## వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ పెన్మత్స రామభద్ర రాజు.




**25.** ఖరీఫ్ పంటకు ఇబ్బంది లేకుండా ప్రతీ చివరి ఎకరానికి సాగునీరు అందించటానికి మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు అందిస్తున్న సహకారంతో కృషి చేస్తున్నామని పాలకొల్లు వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ పెన్మత్స రామభద్ర రాజు తెలిపారు. పోడూరు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న పెన్మత్స రామభద్ర రాజు మాట్లాడుతూ వర్షా బావ పరిస్థితుల వలన సాగునీటికి రైతులకు ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. వాటిని అధిగమించేందుకు రైతులకు నారుమళ్ళకు ఊడ్పు చేలకు అవసరమైన సాగునీటికి ఇబ్బంది లేకుండా చూచేటం దుకు మంత్రి నిమ్మల రామానాయుడు నిరంతరం సాగునీటి సంఘాల ప్రతినిధులను నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయపరచి ఎప్పటికప్పుడు సాగు నీటి పారుదల పరిస్థితులను తెలుసుకుంటున్నారన్నారు. అధికారులకు తగు ఆదేశాలను ఇస్తున్నారన్నారు. ఖరీఫ్ నారుమళ్ల ప్రారంభం నుండిఎండల ప్రభావం వర్షాలు కురవకపోవడం వంటి సమస్యలతో సాగునీటి ఇబ్బందులు తలెత్తాయన్నారు. రైతు బిడ్డగా రైతు పక్షపాతిగా రైతుల కష్టాలు తెలిసిన రామానాయుడు క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు తలెత్త కుండా చూస్తున్నారన్నారు. పోడూరు మండలంలోని గ్రామాలలో తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు ఆర్ డబ్యూ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు గ్రామాలలో పారిశుధ్యం సమస్యలు లేకుండా పంచాయతీ సంబంధిత అధికారులు చూసుకోవాలన్నారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి మాట్లాడుతూ తమ పదవీకాలం ముగుస్తున్నదని మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం మందిరం పక్కన నిర్మించిన రేకుల హాల్ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నామన్నారు. గుమ్మలూరు ఎంపీటీసీ అంబటి సుధాకర్ మాట్లాడుతూ ఎంపీటీసీలకు పదవీకాలం ముగియ వచ్చిందని వారికి రావలసిన గౌరవ వేతనాలు ఇప్పటికైనా చెల్లించాలని కోరారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు శాఖా పరంగా జరుగుతున్న పనులను సమావేశంలో వివరించారు. వాటిపై ఎంపిటిసిలు మానేపల్లి శ్రీధర్ యర్రంశెట్టి వెంకట నరసింహారావు దూసనపూడి దొరబాబు సొసైటీ చైర్మన్లు మేడిశెట్టి బుజ్జి దొమ్మేటి పురుషోత్తం అడిగిన సందేహాలకు వారు సమాధానం ఇచ్చారు. వైస్ ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ ఎంపీడీవో బిఎస్ఎన్ఎల్ మంగాకుమారి రెవెన్యూ సూపర్ టిండెంట్ సత్యనారాయణ మూర్తి ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కుండలేశ్వర క్షేత్రంలో సాధువుల అన్నదాన సేవ

**భిక్షాటనతో వచ్చిన ఆదాయంతో అన్నదానం**
**.భక్తుల ప్రశంసలు అందుకుంటున్న ఇద్దరు సాధువులు.**






డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రముఖ శైవ పుణ్యక్షేత్రమైన కుండలేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, భక్తుల శివనామ స్మరణలతో క్షేత్రం మార్మోగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాకారం వెలుపల గత రెండేళ్లుగా నివసిస్తున్న ఇద్దరు సాధు బిక్షువులు శ్రీను, జోగయ్యలు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. భిక్షాటన ద్వారా వచ్చిన ఆదాయాన్ని దాచిపెట్టి ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి రోజున భక్తులకు అన్న సమారాధన నిర్వహించడం వారి ప్రత్యేకతగా నిలుస్తోంది. స్వార్థం లేకుండా, ఎలాంటి ప్రచారం కోరకుండా సేవాభావంతో వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గతంలో వేసవి కాలంలో ఆలయానికి వచ్చే భక్తులకు దాహార్తిని తీర్చేందుకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసిన ఈ సాధువులు, గత ఏడాది కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఏడాది తొలి ఏకాదశి సందర్భంగా మరోసారి పెద్ద ఎత్తున అన్న సమారాధన చేపట్టి, ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద భోజనాన్ని అందించారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా వచ్చిన ప్రతి ఒక్కరికి ఆత్మీయంగా భోజనం వడ్డించి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వక్తలు మాట్లాడుతూ, "అన్నం పరబ్రహ్మ స్వరూపం. అన్నదానం అన్ని దానాల్లో గొప్పది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అంటే భగవంతునికి సేవ చేసినట్లే. భక్తులందరూ అన్న సమారాధనలో పాల్గొని దైవానుగ్రహం పొందాలి" అని పిలుపునిచ్చారు. ఇటీవల బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాల అనంతరం కుండలేశ్వర క్షేత్రానికి భక్తుల రాక గణనీయంగా పెరిగిందని స్థానికులు తెలిపారు. ఆ కాలం నుంచే ఈ ఇద్దరు సాధువులు క్షేత్రంలోనే ఉంటూ భక్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. కుడలేశ్వర క్షేత్రంతో పాటు ద్రాక్షారామం, శ్రీశైలం, కోటిపల్లి వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కూడా ప్రతి సంవత్సరం ఒక రోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ సేవను విస్తరిస్తున్నారని వెల్లడించారు. సాధువుల జీవన విధానం కూడా భక్తులను ఆకట్టుకుంటోంది. భిక్షాటన ద్వారానే జీవనం సాగిస్తూ, అదే ఆదాయంతో సమాజానికి తిరిగి సేవ చేయడం అరుదైన విషయం అని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు. తమ అవసరాల కంటే ఇతరుల ఆకలిని తీర్చడానికే ప్రాధాన్యం ఇస్తూ వారు చేస్తున్న సేవ నిజమైన త్యాగానికి నిదర్శనమని కొనియాడారు. వ్యాసమహర్షి వంటి మహనీయులు కూడా భిక్షాటన ద్వారానే జీవనం సాగించారని, భిక్షతో వచ్చిన ఆహారాన్ని పరబ్రహ్మ స్వరూపంగా భావించి స్వీకరించేవారని వక్తలు గుర్తు చేశారు. అదే ఆదర్శాన్ని అనుసరిస్తూ ఈ సాధువులు భిక్షాటన ద్వారా వచ్చిన ధనంతో అన్నదానం చేయడం సమాజానికి గొప్ప సందేశమని పేర్కొన్నారు. అన్నదానంలో పాల్గొన్న భక్తులు సాధువుల సేవా భావాన్ని హర్షిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేటి కాలంలో స్వార్థరహిత సేవలు అరుదుగా కనిపిస్తున్నాయని, భిక్షాటన ద్వారా వచ్చిన ఆదాయాన్ని సమాజ సేవకు వినియోగించడం నిజంగా అభినందనీయమని కొనియాడారు.

# అసలేం జరిగింది?..ఆశ్రమ పాఠశాలలో 40 మంది విద్యార్థులు అస్వస్థత!..





వరరామచంద్రా పురం, మండలంలోని, సోములగూడెం, ఆశ్రమ పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనంఅనంతరం విద్యార్థుల్లో కొందరు అస్వస్థతకు గురయ్యారు.పాఠశాలలో మొత్తం 207 మంది విద్యార్థులు భోజనం చేయగా,వారిలో సుమారు 40 మంది విద్యార్థులకు కడుపునొప్పి, విరోచనాల లక్షణాలు కనిపించాయి.దీంతో హాస్టల్ సిబ్బంది అప్రమత్తమై విద్యార్థులను వెంటనే రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.అక్కడ నుండి కోతులగుట్ట ఆసుపత్రి కి తరలించారు.అనంతరం ముందుజాగ్రత్త చర్యగా మరింత మెరుగైన వైద్యసేవల కోసం పి. ఓ. శుభం నొక్వాల్ ఆదేశాలు మేరకు చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.సంఘటనపై సమాచారం అందుకున్న ఐ.టీ.డీ.ఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ పరిస్థితిని సమీక్షించి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వైద్య సేవలు నిరంతరం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. రేఖపల్లి వైద్యాధికారి డాక్టర్ నీలోఫర్ ఆధ్వర్యంలో వైద్య బృందం విద్యార్థులకు చికిత్స అందించారు. సంఘటన విషయం తెలుసుకున్న సంబంధిత ఉన్నతాధికారులు కూడా సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టారు.ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. భోజనం అనంతరం అస్వస్థతకు గల కారణాలపైఅధికారులు విచారణ చేపట్టారు.అంతా బాగానే ఉంది.సకాలంలో స్పందించి వైద్యసేవలు అద్భుతంగా అందించారు.పర్వాలేదు ఇబ్బందులు లేవని సమాచారం.

## జీనబాడు గిరిజన బాలికలహాస్టల్లో వంట పాత్రలు కరువు.

**మూలాన పడిన వంట గ్యాస్ కనెక్షన్లు**
**ప్రతిరోజు కట్టెల పొయ్యిలోనే వంటకాలు.**



అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. జీనబాడు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సుమారు 240.మంది విద్యార్థినిలు విద్యా అభ్యసిస్తుండగా విద్యార్థుల కొరకు వంట చేసే వంట పాత్రలు సరైనవిలేక పోవడం హాస్యపదంగా ఉంది.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి గిరిజన వసతి గృహాలకుపొగలేనిపొయ్యి. గెస్ కనెక్షన్లు అందుబాటులో ఉంచగావాటిని వినియోగించకుండా మూలాన పడేసి ప్రతిరోజు కట్టెల పొయ్యి మీద వంట వండడం వలన కట్టెలు కాలక పూర్తిగా పొగ చిమ్ముకొని ఉడికి ఉడకని ఆహారంహాస్టల్ పిల్లలకు పెడుతున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన (మెను ) భోజనపు ఆహార పట్టికను చూస్తే అద్దం పట్టేలా ఉన్నప్పుడు వంట పాత్రలు ఎలా ఉండాలో సంబంధిత అధికారులకు తెలియదా ధ్వంశమైన పాత్రలోనే అన్నం ఓర్చడం కట్టెల పొయ్యిలోనే అన్నం కూర వండడం ఇది ఎంతవరకు సాధ్యమని ఆలోచించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అనంతగిరి సహాయ గిరిజన సంక్షేమ అధికారి నిర్లక్ష్యమా లేక గిరిజన సంక్షేమ పాఠశాల నిర్వాహకుల లోపమా ఇలాగైతే ప్రభుత్వం పొగలేని పొయ్యి గ్యాస్ కనెక్షన్లు ఎందుకు ఇచ్చిందని పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతి ఆశ్రమం పాఠశాలలో పర్యటించి అక్కడ సమస్యలను గుర్తించి తక్షణమే సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు ఆరోపిస్తున్నారు.

## రోడ్డుప్రమాదానికి గురైనభాస్కర్ రెడ్డిని పరామర్శించిన కాటసాని రామిరెడ్డి



కోవెలకుంట్ల మండలం అమడాల గ్రామ వైఎస్సార్సీపీ నాయకుడు భాస్కర్ రెడ్డి రోడ్డు ప్రమాదానికి గురి అయి చికిత్స పొంది డిశ్చార్జ్ కావడంతో వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి స్వయంగా ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొన్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈకారిక్రమంలో సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి,అంబటి రవి రెడ్డి,నాగ సుబ్బారెడ్డి,చిన్న వెంకట సుబ్బారెడ్డి,నాగిరెడ్డి,నరసింహ రెడ్డి,తదితరులుపాల్గోన్నారు

## కరటం ప్రియ దర్శిని కుటుంబ సభ్యులకు సీఎం ఆర్ ఎఫ్ ఎల్వోసి లెటర్ అందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



తెల్లపల్లి గ్రామానికి చెందిన కరటం,వనతయ్య తన కూతురు అయిన ప్రియదర్శిని కి తీవ్ర జ్వరం రావడంతో జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు వైద్యం కోసం వెళ్లగా పరిస్తితి విషమంగా ఉందని మీరు పెద్ద హాస్పిటల్ కి వెళ్ళాలి అని డాక్టర్ చెప్పగా విజయవాడ లోని అనురాగ్ ఇన్స్టిట్యూట్ మెడికల్ సైన్స్ లో జాయిన్ చేశారు. గత మూడు రోజులుగా డెంగ్యూ జ్వరం తో పోరాడుతూ, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధ పడుతున్న ప్రియదర్శిని, ఐసీయూ లో ఉండాలని రోజుకి సుమారు నలభై వేల రుపాయిలు ఖర్చు అవుతుందని ,మొత్తంగా సుమారు ఏడు లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్ లు చెప్పగా వనతయ్య జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ ని ఆశ్రయించగా,సంజయ్ ఎమ్మెల్యే బాలరాజు తో మాట్లాడి ఎల్ ఓ సి లెటర్ను మంజూరు చేయించారు, శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే చేతుల మీదుగా వనతయ్య చెక్కు అందుకున్నారు. పాప ఆరోగ్యం కుదుట పడ్డాక పాపను తీసుకొని రావాలని,భయ పడాల్సిన అవసరం లేదని మేమశీతా ఉన్నామని,కూటమి ప్రభుత్వం ఉన్నంత వరకు పేదవాడు భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పి పంపించారు, వనతయ్య మాట్లాడుతూ బాలరాజు దేవుడిలా ఆదుకున్నారు అని కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి, మండల ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ కి ఎంతో ఋణపడి ఉంటామన్నారు.

## జె అన్నవరంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**--ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటిన ఎమ్మెల్యే సత్యప్రభ,కూటమి నాయకులు**
**-పీహెచ్సీ ఆసుపత్రికి ఫర్నిచర్, సాంకేతిక పరికరాలు అందజేత**





ఏలేశ్వరం మండలం జె అన్నవరం గ్రామంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,స్థానిక కూటమి పార్టీ నాయకుల సమక్షంలో కార్యక్రమాలు నిర్వహించారు.ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు అందించిన మొక్కలను ఎమ్మెల్యే పంపిణీ చేసి,మండల నాయకులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం రూ. 1.60 లక్షల మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన హ్యాండ్పంపును ప్రారంభించారు.జె అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన ఫర్నిచర్,ఫ్రిజ్, టేబుల్స్ బీరువాలు,ఇతర సాంకేతిక పరికరాలను ఎమ్మెల్యే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.అనంతరం గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు,తాగునీటి సౌకర్యాలు, వైద్య సేవలు,పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో రామరాజు వర్మ,మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,లింగంపల్లి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్,నాయకులు అలక రాజు, బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,బస్వా మహాలక్ష్మి ప్రసాద్,పసల సూరిబాబు,మైరాల కనకారావు, జగటాపు సూరిబాబు,పెంటకోట శ్రీధర్,సూతి బాబులు,నూకతాటి ఈశ్వరుడు,వణుం మంగ,ఉపాధి హామీ ఏపీవో,సిబ్బంది, ఉద్యాన శాఖ అధికారులు,వైద్య సిబ్బంది, కార్యకర్తలు,రైతులు, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రత్యక్ష ఎన్నికల దిశగా అడుగులు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఓ భారీ మలుపు తిరగబోతోంది. స్థానిక సంస్థల్లో ఏళ్ల తరబడి శాపంగా మారిన క్యాంప్ రాజకీయాలు , బేరసారాలు, బెదిరింపులకు శాశ్వతంగా చరమగీతం పాడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత కీలకమైన ప్రజాస్వామ్య సంస్కరణకు రూపకల్పన చేస్తున్నారు. మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, జిల్లా పరిషత్ ( చైర్మన్లు, మండల పరిషత్ అధ్యక్షులను ప్రజలే నేరుగా ఎన్నుకునే ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని పునరుద్ధరించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. పరోక్ష ఎన్నికల పేరిట స్థానిక సంస్థల్లో సాగుతున్న ప్రజాస్వామ్య హననాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు భావిస్తున్నారు. పరోక్ష ఎన్నికల విధానంలో గ్రామ, వార్డు స్థాయి ప్రజాప్రతినిధులను ఎన్నుకున్న తర్వాత, వారు తమ నాయకుడిని ఎన్నుకుంటారు. ఈ క్రమంలో అధికార బలం, ఆర్థిక ప్రాబల్యం, పోలీసు వ్యవస్థ దుర్వినియోగం పీక్ స్టేజ్‌కు చేరుకుంటాయి. మెజార్టీ రాని అధికార పార్టీలు కూడా ప్రతిపక్షాల నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులను రిసార్టులకు తరలించడం, క్యాంపులు నిర్వహించడం, రకరకాల ఒత్తిళ్లకు గురిచేసి తమవైపు తిప్పుకోవడం ఆనవాయితీగా మారింది. చివరికి ప్రజల తీర్పు ఒకటైతే, పీఠంపై కూర్చునేది మరొకరయ్యే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ అక్రమ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే ప్రజల చేతికే నేరుగా ఓటు హక్కు ఇవ్వడమే ఏకైక మార్గమని భావిస్తున్నారు.సాధారణంగా ఏ అధికార పార్టీ కూడా ఇటువంటి ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని తీసుకురావడానికి సాహసించదు. ఎందుకంటే, పరోక్ష విధానం ఉంటే వార్డుల్లో సీట్లు తగ్గినా, సర్పంచ్ లేదా కౌన్సిలర్లను లొంగదీసుకుని మున్సిపాలిటీలు, జడ్పీలను కైవసం చేసుకునే వెసులుబాటు అధికారంలో ఉన్న పార్టీకి ఉంటుంది. అయితే, అక్రమ మార్గాల్లో పీఠాలను దక్కించుకునే సంస్కృతి కంటే, పారదర్శకమైన ప్రజా తీర్పుకే ప్రాధాన్యత ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు వ్యూహంగా కనిపిస్తోంది. పరోక్ష ఎన్నికల్లో జరిగే కోట్లాది రూపాయల బేరసారాలకు స్వస్తి పలికితే, స్థానిక సంస్థల్లో జవాబుదారీతనం పెరుగుతుందనేది నమ్మకం.గత



చరిత్రను పరిశీలిస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. 1987లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలో తొలిసారిగా మున్సిపల్ చైర్మన్లు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులకు నేరుగా ప్రజలే ఓటు వేసే విధానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తర్వాత 2000వ దశకం ప్రారంభంలో చంద్రబాబు హయాంలోనూ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను నేరుగా ఎన్నుకునే పద్ధతి నడిచింది. అయితే, కౌన్సిల్‌లో ఒక పార్టీకి మెజార్టీ ఉండి, మేయర్, చైర్మన్ మరొక పార్టీకి చెందినవారు గెలిస్తే పాలనలో ప్రతిష్టంభన ఏర్పడుతోందనే నెపంతో తర్వాతి ప్రభుత్వాలు మళ్లీ పరోక్ష విధానానికే మొగ్గు చూపాయి.చట్టపరమైన కోణంలో చూస్తే.. భారత రాజ్యాంగంలోని 243అ పంచాయతీలు, 243ఖీ మున్సిపాలిటీలు నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల అధ్యక్షుల ఎన్నికల విధానాన్ని నిర్ణయించే సర్వాధికారాలు రాష్ట్ర శాసనసభలకే ఉన్నాయి. దీనికోసం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం-1994 , అలాగే ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం-1965 , మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం-1994లకు అసెంబ్లీలో సవరణలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత కూటమికి అసెంబ్లీలో అత్యధిక మెజార్టీ ఉన్నందున, ఈ చట్టసవరణ చేయడం ప్రభుత్వానికి సునాయాసమైన ప్రక్రియే కానుంది. ఈ ప్రత్యక్ష విధానం అమల్లోకి వస్తే రాజకీయ పార్టీలపై, స్థానిక నాయకత్వంపై తీవ్ర ప్రభావం పడనుంది. కేవలం డబ్బు సంచులతో కౌన్సిలర్లను కొనుగోలు చేసే ధనస్వామ్య నాయకులకు కాలం చెల్లి, ప్రజల్లో మంచి గుర్తింపు, ఆమోదయోగ్యత ఉన్న నాయకులకే పార్టీలు బీ-ఫారాలు ఇవ్వాల్సి వస్తుంది. ఒక వేళ కౌన్సిల్‌లో ప్రతిపక్షాల బలం ఎక్కువగా ఉన్నా, ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడిన మేయర్, చైర్మన్ బడ్జెట్ ఆమోదం, పాలనా నిర్ణయాల్లో అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. అధికారంలో ఉండి కూడా పరోక్ష లబ్ధిని వదులుకుని ప్రత్యక్ష ఎన్నికలకు వెళ్లడం అనేది ఒక రాజకీయ తెగువగా అభివర్ణించవచ్చు. ఈ ప్రతిపాదన గనుక చట్టరూపం దాల్చి అమల్లోకి వస్తే, భవిష్యత్తులో దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆంధ్రప్రదేశ్ స్థానిక పాలనలో మార్గదర్శిగా నిలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి

# అమర్ రాజా చుట్టూ రాజకీయం

**గుంటూరు :** తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి గిగా కారిడార్‌లో అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ సంస్థకు చెందిన అడ్వాన్స్‌డ్ కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ విజయవంతంగా ప్రారంభమవ్వడం పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది. నాలుగు దశాబ్దాలుగా చిత్తూరు నేలను కేంద్రంగా చేసుకుని ఎదిగిన ఒక స్వదేశీ దిగ్గజ సంస్థ, ఏకంగా 9,500 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించే లిథియం-అయాన్ గిగాఫ్యాక్టరీ ప్రాజెక్టును పొరుగు రాష్ట్రానికి తరలించాల్సి రావడంపై ఏపీలో రాజకీయం ప్రారంభమయింది. ఈ పరిణామాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రంగానికి జరిగిన తీరని లోటుగా అభివర్ణిస్తూ, తెలుగుదేశం పార్టీ గతాన్ని తవ్వి తీస్తూ వైఎస్సార్‌సీపీపై తీవ్రంగా విమర్శలు చేస్తోంది. ఈ ప్రారంభోత్సవం వెనువెంటనే ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమాల వేదికగా చేసిన ప్రకటన ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అమరరాజా సంస్థపై సాగిన రాజకీయ కక్షసాధింపు చర్యలు, వేధింపుల కారణంగానే రాష్ట్రం ఒక చారిత్రక పారిశ్రామిక అవకాశాన్ని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరరాజా ఛైర్మన్ గల్లా జయదేవ్ కుటుంబానికి ఏపీ సమాజం క్షమాపణలు చెప్పాల్సిన పరిస్థితిని గత ప్రభుత్వం తెచ్చిపెట్టిందని, నాటి జగన్ రెడ్డి సర్కార్ అవలంబించిన విధ్వంసకర విధానాలే ఈ ప్రాజెక్ట్ తెలంగాణ పాలమూరు రంగానికి వెళ్లడానికి కారణమని లోకేష్ తో పాటు టీడీపీ శ్రేణులు తీవ్రస్థాయిలో విమర్శలు ప్రారంభించాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమరరాజా గ్రూప్‌ను రాజకీయ లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్న ఆరోపణలుఉన్నాయి. గల్లా జయదేవ్ టీడీపీ ఎంపీగా ఉండటంతో, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ద్వారా ప్లాంట్ల మూసివేత నోటీసులు ఇవ్వడం, విద్యుత్ , నీటి సరఫరాను అడ్డుకోవడం, కేటాయించిన 253 ఎకరాల పారిశ్రామిక భూములను రద్దు చేసేందుకు ప్రయత్నించడం వంటి చర్యలు చోటుచేసుకున్నాయి. ఈ తీవ్ర ఒత్తిళ్లు, అనిశ్చితి



వాతావరణాన్ని తట్టుకోలేకనే అమరరాజా తన భవిష్యత్ విస్తరణ అయిన లిథియం-అయాన్ ఈవీ బ్యాటరీ క్లస్టర్‌ను తెలంగాణకు తరలించాల్సి వచ్చిందని పారిశ్రామిక నిపుణులు సైతం విశ్లేషిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో ఒకరి నష్టం మరొకరికి లాభంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ యువతకు రావాల్సిన వేలాది ఉద్యోగాలు, రాష్ట్రానికి దక్కాల్సిన కోట్ల రూపాయల పన్ను ఆదాయం నేడు తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాకు దక్కాయి. తెలంగాణ ప్రభుత్వం సమకూర్చిన అనుకూల వాతావరణంతో దివిటిపల్లి వద్ద అమరరాజా తన ఆసియాలోనే అతిపెద్ద గిగాఫ్యాక్టరీల్లో ఒకదానిని సాకారం చేసుకుంటోంది. చిత్తూరు ప్రాంతంలో ఉపాధి ఆశలు అడుగంటిపోగా, పొరుగు రాష్ట్రం గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారడంపై రాయలసీమ ప్రజల్లోనూ, వ్యాపార వర్గాల్లోనూ తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రస్తుతం ఏపీలోని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఈ అంశాన్ని ఒక పదునైన కేస్ స్టడీగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పక్కా వ్యూహం సిద్ధం చేసింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అవలంబించిన కక్షసాధింపు పారిశ్రామిక విధానాలు ఎవరికీ శ్రేయస్కరం కావని, దాంతో రాష్ట్ర ప్రతిష్ట ఏ విధంగా దెబ్బతిన్నదో వివరించడానికి జిల్లాల వారీగా ప్రచారానికి సిద్ధమవుతోంది. గతం గడిచిపోయినా.. అమరరాజా గ్రూప్ ఏపీలో చేపట్టబోయే ఏ ఇతర నూతన విస్తరణ ప్రాజెక్టులకైనా తమ ప్రభుత్వం ఎర్ర తివాచీ పరుస్తుందని, పూర్తి సహకారాన్ని అందిస్తుందని నారా లోకేష్ పునరుద్ఘాటించారు. కేవలం ఒక్క అమరరాజాయే కాకుండా, గతంలో రాష్ట్రం నుంచి బయటకు వెళ్లిపోయిన సుజలాన్, ఫాక్స్‌కాన్ అసెంబ్లీ యూనిట్లు, ఇతర చిన్న-తరహా పరిశ్రమల నిర్వాహకులకు మళ్లీ భరోసా కల్పిస్తూ ఏపీలో పారిశ్రామిక పునరుజ్జీవనానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇది 'జగన్ మార్క్ పాలనా వైఫల్యం'పై పోరాటానికి టీడీపీకి దొరికిన బలమైన ఆయుధంగా మారింది. రాబోయే రోజుల్లో ఈ పారిశ్రామిక రాజకీయం ఏపీలో మరింత వేడెక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

# రెంటీకి చెడ్డా చెవిరెడ్డి

**తిరుపతి :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒకప్పుడు అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, నమ్మినబంటుగా చక్రం తిప్పిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు తీవ్ర అంధకారంలో పడినట్లే కనిపిస్తోంది. పార్టీలో ఆయనకు దక్కిన ప్రాధాన్యత, హోదా మరే నాయకుడికీ లభించలేదనడంలో సందేహం లేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఏకంగా ఒంగోలు లోక్‌సభ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు అప్పగించడమే కాకుండా, ఎంపీ టికెట్ ఇచ్చి మరీ బరిలోకి దించారు. కానీ, మారిన పరిస్థితులు, అంతర్గతంగా బయటపడిన సంచలన నిజాలు జగన్ మోహన్ రెడ్డికి తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించాయని, ఫలితంగానే చెవిరెడ్డిని పార్టీ యాజమాన్యం పూర్తిగా పక్కన పెట్టేసిందనే చర్చ వైసీపీ వర్గాల్లో తీవ్రంగా సాగుతోంది.జగన్ ఆగ్రహానికి ప్రధాన కారణం లిక్కర్ స్కామ్ వ్యవహారమేనని పార్టీ వర్గాలు నమ్ముతున్నాయి. పాలనలో మద్యం విధానం రూపకల్పన, డిస్టిలరీల వ్యవహారాల్లో చెవిరెడ్డి కీలక పాత్ర పోషించారని, అయితే ఆ ప్రక్రియలో జగన్ రెడ్డికి, పార్టీకి తెలియకుండా పెద్ద ఎత్తున నిధులు మళ్లించి, తన స్వప్రయోజనాల కోసం డబ్బులు మిగుల్చుకున్నారని సిట్ లెక్కల్లో తేలింది. మద్యం కుంభకోణంలో సొంత మనుషులే తనను మోసం చేశారనే క్లారిటీ జగన్‌కు రావడంతో, చెవిరెడ్డి పట్ల ఉన్న నమ్మకం కాస్తా తీవ్ర అసంతృప్తిగా మారింది. ఆ దెబ్బతోనే ఆయనకు జగన్ దగ్గర ఎంట్రీ బంద్ అయిందనే వార్తలు వినిపిస్తున్నాయి.ఒకప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌లో నిత్యం దర్శనమిచ్చే చెవిరెడ్డి, ఇప్పుడు కనీసం జగన్ పక్కన నిలబడే అర్హతను కూడా కోల్పోయినట్లయింది. గత కొన్ని నెలలుగా జగన్ మీడియా సమావేశాల్లో కానీ, ముఖ్యమైన పార్టీ సమావేశాల్లో కానీ ఆయనెక్కడా కనిపించకపోవడం ఈ ఊహాగానాలకు బలాన్ని చేకూరుస్తోంది. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డికి తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్ దక్కే అవకాశాలు దాదాపు శూన్యమని పొలిటికల్ కారిడార్‌లో టాక్ నడుస్తోంది. పరిస్థితిని బట్టి చంద్రగిరి నియోజకవర్గం నుంచి ఆయన కుమారుడు మోహిత్ రెడ్డికి ఏమైనా అవకాశం కల్పిస్తారా అంటే.. అప్పటివరకు ఉండే రాజకీయ సమీకరణాలు, జగన్ ఆలోచనా విధానాన్ని బట్టి అది కూడా అనుమానాస్పదమేనని తెలుస్తోంది.సజ్జల వర్గం గనుక చెవిరెడ్డిని మరింతగా టార్గెట్ చేస్తే, ఆయన ఇక వైసీపీలో మనుగడ సాగించడం అసాధ్యమనే భావనకు పార్టీ శ్రేణులు వస్తున్నాయి. జగన్ దయ కోల్పోయిన నాయకుడికి వైసీపీలో భవిష్యత్తు లేదనేది బహిరంగ సత్యం. కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాల్సిన నాయకుడే నమ్మకద్రోహం' చేశాడనే ముద్ర పడటంతో, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజకీయ జీవితానికి గండం తెచ్చి పెట్టింది. సజ్జల వ్యూహాలకు బలైపోతున్న చెవిరెడ్డి, వైసీపీని వీడి వేరే దారి చూసుకుంటారా లేక రాజకీయంగా మౌనం పాటిస్తూ కాలానికి వదిలేస్తారా అనేది వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా, వైఎస్ జగన్ సొంత గుడారంలో చెవిరెడ్డి చాప్టర్ దాదాపు ముగింపునకు వచ్చిందనేది ఎక్కువ మంది నమ్ముతున్న అంశం.

## ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరించేవారిని ఉపేక్షించబోం

ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే వారు ఎవరైనా సరే, ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. స్మగ్లింగ్‌కు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ప్రభుత్వ అధికారుల పాత్ర ఉన్నట్లు తేలితే మరింత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు 'ఆపరేషన్ అరణ్య'ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని ఆయన తెలిపారు. కడప జిల్లా అవధూత కాశినాయన మండలంలో శనివారం రూ.1.5 కోట్ల విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఘటనపై ఆయన అటవీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లతో పాటు వారికి సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు పవన్ కల్యాణ్‌కు వివరించారు. శనివారం తెల్లవారుజామున వరికుంట్ల గ్రామ సమీపంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం, రాష్ట్ర ఇంటెలిజెన్స్ బృందానికి అందిన కచ్చితమైన సమాచారంతో వాహనాలను తనిఖీ చేశారు. ఇంటి సామాగ్రి ముసుగులో బొలెరో మ్యాక్స్ ట్రక్కులో దుంగలను తరలిస్తున్న హర్యానాకు చెందిన సన్నీ, రమేశ్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. వారి నుంచి వాహనాన్ని, దుంగలను స్వాధీనం చేసుకున్నారు.
విచారణలో భాగంగా, జ్యోతి ఫారెస్ట్ బీట్‌లో పనిచేస్తున్న బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడు ఈ ముఠాకు సహకరిస్తున్నట్లు తేలడంతో అతడిని కూడా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసు వెనుక బెంగళూరు, హర్యానా, కోల్‌కతా కేంద్రాలుగా పనిచేస్తున్న ప్రధాన సూత్రధారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రధాన సూత్రధారులను వెంటనే అరెస్టు చేయాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడి పాత్రపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సూచించారు.

## జవాబుదారీతనానికి నిదర్శనం

నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారని, ఇది ఎన్డీఏ ప్రభుత్వంలో జవాబుదారీతనానికి నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు. ఇదే నైతికతను ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రదర్శించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ పరీక్ష నిర్వహణలో తీవ్రమైన అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించారు. "దాదాపు 3.5 లక్షల మంది టీచర్ అభ్యర్థుల భవిష్యత్తును ఫణంగా పెడుతూ, డీఎస్సీ పరీక్ష నిర్వహణలో జరిగిన అంతులేని అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ, రాష్ట్రంలో అదే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ తన పదవికి రాజీనామా చేస్తారా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని కూడా జగన్ ప్రశ్నించారు. "ఎన్డీఏ ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే ప్రమాణాలు, విలువలు, జవాబుదారీతనానికి పూర్తిగా పాతర వేస్తూ, సీఎం చంద్రబాబు తన కొడుకు పదవిని కాపాడుకుంటారా?" అని నిలదీశారు. జాతీయ స్థాయిలో ఎన్డీఏ పాటిస్తున్న ప్రమాణాలను రాష్ట్రంలో ఎందుకు విస్మరిస్తున్నారని జగన్ తన పోస్టులో ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు

## ఆగస్టు నుంచి 'సంజీవని'..

-మొదటిపేజీ తరువాయి

బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించేలా 'సంజీవని'ని తీర్చిదిద్దామని తెలిపారు. ఈ పథకంలో భాగంగా ప్రతి పౌరునికి ఒక డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, కుటుంబ సభ్యులందరికీ హెల్త్ ఐడీలు జారీ చేస్తామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల ఆరోగ్య సమాచారాన్ని ఒకే వేదికపై అనుసంధానం చేస్తామని వివరించారు. కేవలం వ్యాధి వచ్చాక చికిత్స అందించడమే కాకుండా, వ్యాధులు రాకముందే గుర్తించడం (ప్రెడిక్టివ్), నివారణ చర్యలు చేపట్టడం (ప్రివెంటివ్), అవసరమైనప్పుడు నాణ్యమైన వైద్యం అందించడం (క్యూరేటివ్) అనే త్రిముఖ వ్యూహంతో సంజీవని పనిచేస్తుందని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 80 లక్షల మంది తీవ్ర వ్యాధులతో బాధపడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయని, ఈ పరిస్థితిని మార్చేందుకే ఈ ప్రాజెక్టును తీసుకొస్తున్నామని అన్నారు. నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, మాతా-శిశు సంరక్షణ, 108, 104 సేవలు, ఈ-ఔషధి వంటి అన్ని వ్యవస్థలను ఒకే డిజిటల్ గొడుగు కిందికి తీసుకొస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో ఏఐ ఆధారిత వైద్య సహాయం, టెలీమెడిసిన్, రిమోట్ కేర్ వంటి సేవలను కూడా ఇందులో భాగం చేస్తామని తెలిపారు.

### సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

ప్రజారోగ్యంతో పాటు సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్లు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం-2.0 వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల్లో సృష్టించిన గందరగోళాన్ని సరిదిద్దేందుకు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో రీసర్వే చేపడుతున్నామని, వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 2028 నాటికి కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి, రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు.

### గత ప్రభుత్వంపై విమర్శలు.. సాగునీటిపై హామీ

గత ఐదేళ్లలో గొడ్డలి పార్టీ నేతలు ఒక్క ఎకరాకు అదనంగా నీరు ఇవ్వలేదని, ఒక్క పరిశ్రమ తేలేదని చంద్రబాబు విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులకు పైసా ఖర్చు చేయని వారే ఇప్పుడు రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వేదవతి ప్రాజెక్టును రూ.1,768 కోట్లతో పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని తెలిపారు.

### ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్‌ను

సభ అనంతరం అదే వేదికపై నుంచి ముఖ్యమంత్రి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాను గత పాలకుల్లా పరదాలు కట్టుకుని, చెట్లు నరికించి సభలు పెట్టడం లేదని, ప్రజల మధ్యకు నేరుగా వస్తున్నానని అన్నారు. సీఎం అంటే సచివాలయంలో కూర్చునే చీఫ్ మినిస్టర్ మాత్రమే కాదని, ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్ అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.197 కోట్ల చెక్కును సీఎం అందజేశారు.

## ఆర్గానిక్ బాటలో జగన్

**ఏలూరు :** డిజిటల్ ప్రపంచంలో పెయిడ్ ట్రాఫిక్ కోసం చాలా మంది డబ్బులు కడుతూంటారు. తమ పోస్టులకు రీచ్ రావడానికి.. తాము చేసే ప్రకటనల్ని ఎక్కువ మంది చూడటానికి.. తమ వీడియోలను ఎక్కువ మంది చూడటానికి డబ్బులు కడుతూంటారు. అయితే నిజానికి అలా కట్టడం వల్ల ఎక్కువ మంది చూడరు. నెంబర్స్ మాత్రమే కనిపిస్తాయి. అంటే ప్రయోజనం కనిపిస్తుంది కానీ.. పనికి రాదు. జగన్ రెడ్డి కూడా అదే మార్క్ రాజకీయాలు చేస్తున్నారు. పూర్తిగా పెయిన్ పాలిటిక్స్ చేస్తూ? ఆర్గానిక్ బాటను మర్చిపోయారు.రాజకీయ నాయకుడు ఏదైనా కార్యక్రమం చేస్తే ప్రజల భాగస్వామ్యం ఉండేలా చేసుకోవాలి. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన, సహజమైన సమస్యలను పట్టుకుని బాధితుల మధ్యకు వెళ్తున్నప్పుడు వారిని కలవాలి. కానీ జగన్ రెడ్డి ఆ సమస్య పేరుతో తాను ఓ డ్రామా సృష్టించుకుని దానిలో నటించి వెళ్లిపోతారు. సమస్య ఏదైనా సరే, దాని చుట్టూ కొంతమంది నేతలతో ఒక ఆర్టిఫిషియల్ డ్రామా నడిపిస్తే చాలు రాజకీయం చేయవచ్చని జగన్ భావిస్తున్నారని, కానీ ఈ వ్యూహం ప్రజల్లో ఆయన నమ్మకాన్ని మరింత దిగజారుస్తోంది.ఇటీవల అక్వా రైతులు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారంటూ వైఎస్సార్‌సీపీ పెద్ద ఎత్తున హడావుడి చేసింది. అయితే, క్షేత్రస్థాయిలో అక్వా రైతుల వద్దకు వెళ్లి వారి బాధలు వినకుండా.. ఫేక్ సభ పెట్టి .. పార్టీ నేతలతో మాట్లాడి డ్రామా పాలిటిక్స్ చేశారు. ఈ పోరాటం ఏ ఒక్క అసలైన అక్వా రైతునూ కదిలించలేకపోయింది. ఇప్పుడు అదే తరహా మైండ్ గేమ్ పొగాకు రైతుల విషయంలోనూ పునరావృతమవుతోంది. అసలైన రైతులతో కనెక్ట్ కాకుండా, కేవలం కెమెరాల ముందూ, ముందస్తుగా సిద్ధం చేసిన స్క్రిప్ట్‌ల చుట్టూ రాజకీయాలు నడపడం వల్ల ప్రతిపక్షంగా సాధించే ప్రయోజనమేమీ లేకుండా పోతోంది. ఈ శైలి వెనుక జగన్ ఎదుర్కొంటున్న ఓ రకమైన ఆత్మన్యూనతా భావం ఉంది.

RNI:APTEL/2023/87729
ప్రశ్నించడం అందరి హక్కు...
PEN SATTA Telugu Daily

# బొద్దింకల విజయం!

దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని కుంగదీసిన నీట్ పేపర్ లీక్ వివాదం చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికే గండికొట్టింది. ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడంతో ఏళ్ల తరబడి రగులుతున్న వివాదం కీలక మలుపు తిరిగింది. వాస్తవానికి ఈ వివాదం కొత్తదేమీ కాదు. 2024లోనే నీట్-యూజీ పరీక్షలో అక్రమాల ఆరోపణలు తలెత్తాయి. హజారీబాగ్, రాంచీవంటి ప్రాంతాల్లో పేపర్ లీక్ జరిగిందన్న ఆరోపణలపై బిహార్ పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అప్పట్లో పార్లమెంటులో ఈ అంశంపై తీవ్ర దుమారం రేగింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశ పరీక్షా వ్యవస్థనే 'మోసపూరితం' అని అభివర్ణించగా, మంత్రి ప్రధాన్ మాత్రం పాట్నాలోని ఒక్క కేంద్రానికే అక్రమాలు పరిమితమని, గత ఏడేళ్లలో ఎలాంటి పేపర్ లీక్‌కు ఆధారాల్లేవని పదేపదే సమర్థించుకున్నారు. సుప్రీంకోర్టు జోక్యంతో గ్రేస్ మార్కులు పొందిన విద్యార్థుల ఫలితాలను రద్దు చేసి, 1,563 మందికి పునఃపరీక్ష నిర్వహించాలని ఆదేశాలు వెలువడ్డాయి. అయినప్పటికీ మంత్రి తన వైఖరిని మార్చుకోలేదు. ఈ పరిణామాలు విద్యార్థుల్లో ప్రభుత్వంపై అవిశ్వాసాన్ని మరింత పెంచాయి.

ఈ నేపథ్యంలో 2026లో మరోసారి నీట్-యూజీ పరీక్ష వివాదాస్పదమైంది. మే 3, మే 7 తేదీల్లో నిర్వహించిన పరీక్షల్లో అక్రమాలు వెలుగుచూడటంతో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆ పరీక్షలను రద్దు చేసింది. వ్యవహారాన్ని సీబీఐ విచారణకు అప్పగించారు. జూన్ 21న పునఃపరీక్ష నిర్వహించి, జూలై 16న ఫలితాలు ప్రకటించారు. అయితే అప్పటికే విద్యార్థుల్లో రగిలిన ఆగ్రహం చల్లారలేదు. ఈ వ్యవహారంపై 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు ఉధృతమయ్యాయి. పర్యావరణవేత్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ నిరాహారదీక్షకు దిగడంతో ఉద్యమానికి మరింత ఊపు వచ్చింది. విద్యార్థులు, బాలీవుడ్ ప్రముఖులు, ప్రతిపక్ష నేతలు ఏకమై మంత్రి రాజీనామాను ఏకైక డిమాండ్‌గా ముందుకు తెచ్చారు. పదిరోజులుగా సాగిన ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించి, ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి పెంచింది. చివరకు ప్రధాని నరేంద్ర మోదీ పేపర్ లీక్‌లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వీడియో సందేశం ద్వారా హామీ ఇచ్చినా, ఆందోళనలు ఆగలేదు.

ఎట్టకేలకు శనివారం ధర్మేంద్ర ప్రధాన్ తన రాజీనామా లేఖను ప్రధానికి పంపి, దేశ యువతకు ఉద్దేశించి సుదీర్ఘ లేఖ విడుదల చేశారు. తన నాలుగు దశాబ్దాల విద్యా రంగ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, పటిష్ఠమైన, సమ్మిళిత విద్యా వ్యవస్థే బలమైన దేశానికి పునాది అని తాను ఎప్పుడూ నమ్ముతానని పేర్కొన్నారు. గత పది రోజులుగా జరిగిన పరిణామాలు తనను బాధించాయని, అయితే ఇది తన వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన అంశం కాదని స్పష్టం చేశారు. అక్రమాలు వెలుగులోకి రాగానే సీబీఐ విచారణకు ఆదేశించడం, పరీక్షలను రద్దు చేయడం, విజయవంతంగా పునఃపరీక్ష నిర్వహించడం వంటి చర్యలను ప్రస్తావిస్తూ, తాను ఎన్నడూ బాధ్యత నుంచి తప్పుకోలేదని పేర్కొన్నారు. జంతర్ మంతర్ వద్ద, దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, దేశవ్యతిరేక శక్తులు దీన్ని అవకాశంగా వాడుకోకుండా ఉండేందుకు, జాతీయ సమైక్యత కొనసాగేందుకు, ఏ ఒక్క విద్యార్థి భవిష్యత్తూ న్యాయపరమైన చిక్కుల్లో చిక్కుకోకుండా ఉండేందుకు తాను రాజీనామా నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. యువశక్తే దేశ అసలైన బలమని, వారిని గందరగోళ చక్రంలో చిక్కుకోనివ్వబోనని తన సంకల్పంగా పేర్కొన్నారు. తనకు అవకాశం కల్పించిన ప్రధాని మోదీకి, మంత్రివర్గ సహచరులకు, మంత్రిత్వ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి రాజీనామాపై సీజేపీ హర్షం వ్యక్తం చేసింది. 'ఇది విద్యార్థుల విజయం' అంటూ ప్రకటన విడుదల చేసింది. జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు జరుపుకోగా, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ, గాంధేయ మార్గంలో సాగిన శాంతియుత ఉద్యమం ఫలించిందని, ఇది ప్రజాస్వామ్య విజయమని అభివర్ణించారు. అయితే తమ ఇతర డిమాండ్లు- విద్యార్థులపై పోలీసుల చర్యలపై కఠిన చర్యలు, వారిపై నమోదైన కేసుల ఉపసంహరణ- నెరవేరే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.

మంత్రి రాజీనామాతో ఈ వివాదానికి తాత్కాలిక విరామం లభించినా, అసలైన సవాలు ఇప్పుడే మొదలవుతుంది. ఒక్క మంత్రి పదవి నుంచి తప్పుకోవడం వల్ల

## సంపాదకీయం

దేశంలోని పరీక్షా వ్యవస్థలో లోపాలు దానంతట అవే సరిదిద్దుకోవు. కోట్లాది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్‌వంటి పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించడమే అసలు సమస్య! నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరు, పరీక్షా పత్రాల భద్రత, సాంకేతిక వ్యవస్థల పటిష్ఠతవంటి అంశాలపై సమగ్రమైన సమీక్ష జరగాల్సిన అవసరం ఉంది. కేవలం రాజకీయ ఒత్తిడికి తలొగ్గి ఒక వ్యక్తిని బలిపశువును చేయడం పరిష్కారం కాదు; వ్యవస్థాగత లోపాలను గుర్తించి, పునాది స్థాయిలో సంస్కరణలు తీసుకురావడమే నిజమైన పరిష్కారం. విద్యార్థుల శ్రమను, వారి కుటుంబాల ఆశలను ఏమాత్రం లెక్కచేయని నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అదే సమయంలో, శాంతియుత నిరసనల ద్వారా తమ గొంతును వినిపించి, జవాబుదారీతనాన్ని రాబట్టగలమని నిరూపించిన యువత చైతన్యం అభినందనీయం. ప్రజాస్వామ్యంలో పౌరుల భాగస్వామ్యానికి, శాంతియుత ఉద్యమాలకు ఉన్న శక్తిని ఈ పరిణామం మరోసారి రుజువు చేసింది. అయితే విజయోత్సవాలతో ఆగిపోకుండా, విద్యా వ్యవస్థ ప్రక్షాళన పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత కూడా విద్యార్థులదే. కొత్తగా బాధ్యతలు చేపట్టే మంత్రి ఎవరైనా, గత అనుభవాల నుంచి గుణపాఠాలు నేర్చుకుని, విద్యార్థుల విశ్వాసాన్ని తిరిగి పొందేందుకు నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ భవిష్యత్తు అయిన యువత చదువులపైనే దృష్టి పెట్టేలా, నిష్పాక్షికమైన, పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను నిర్మించడమే ఇప్పుడు అందరి ముందున్న అసలైన లక్ష్యం. ఈ ఉదంతం కేవలం ఒక మంత్రి పదవీ గండం మాత్రమే కాదు, యావత్ పాలనా వ్యవస్థకు ఒక హెచ్చరిక. అధికారంలో ఉన్నవారు ప్రజల నమ్మకాన్ని తేలిగ్గా తీసుకుంటే, ఆ మూల్యం ఎంత భారీగా ఉంటుందో ఇది స్పష్టం చేసింది. విద్యార్థుల శ్రమ, తల్లిదండ్రుల ఆశలు అంకెల్లో కొలవలేనివి; వాటిని కాపాడటమే నిజమైన పాలనా ధర్మం. ఈ పరిణామం విద్యా వ్యవస్థ పునర్నిర్మాణానికి నాంది కావాలేగానీ, మరో రాజకీయ అధ్యాయంగా మిగిలిపోకూడదు!

---

### పనికొచ్చే పలుకు



# ..క్షమిచ్చేద్దాం!

మనిషి జీవితంలో ఎదురయ్యే అనేక సవాళ్లలో అత్యంత కష్టతరమైనది -తనకు హాని చేసినవారిని క్షమించడం! ఇది కేవలం నైతిక ఉపదేశం కాదు.. జీవన శైలిని సమూలంగా మార్చే గొప్ప సూత్రం. సుమతీ శతకకారుడు బద్దెన ఈ ప్రాపంచిక సత్యాన్ని ఎంతో అందంగా ఇలా చెప్పాడు:

**"ఉపకారికి నుపకారము**
**విపరీతము గాదు సేయ వివరింపంగా,**
**అపకారికి నుపకారము**
**నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ!"**

మనకు మేలు చేసినవారికి తిరిగి మేలు చేయడం సహజం. ఇందులో గొప్పతనమేమీ లేదు. ఇది ప్రతి మనిషిలోనూ సహజంగా ఉండే స్పందన. కానీ నిజమైన మనోబలం, నిజమైన నేర్పు అనేవి బయటపడేది తనకు కీడు చేసినవారిపట్ల మనం ఎలా ప్రవర్తిస్తామన్న దానిలోనే. గతంలో వారు చేసిన తప్పులను గుర్తు చేస్తూ, పగతో రగిలిపోతూ బతకడం సులభమే. కానీ ఆ తప్పులను పక్కనపెట్టి, ద్వేషాన్ని విడనాడి, అవసరమైతే వారికి సహాయం చేయగలిగే మనస్తత్వం అలవర్చుకోవడమే అసలైన జీవన కళ.

ఈ ఆలోచనను నేటి జీవనశైలికి అన్వయించుకుంటే, దీని విలువ మరింత స్పష్టమవుతుంది. మనం రోజువారీ జీవితంలో ఎంతోమందితో సంబంధాలు కొనసాగిస్తుంటాం... కుటుంబంలో, స్నేహితుల మధ్య, కార్యాలయంలో. ఈ సంబంధాల్లో అపార్థాలు, గొడవలు, నొప్పించే మాటలు సహజం. అయితే వీటిని మనసులో పెట్టుకుని, ప్రతీకారేచ్ఛతో బతకడం మొదలుపెడితే, అది మనల్ని లోలోపల కుంగదీస్తుంది. మానసిక ఆరోగ్యంపై దీని ప్రభావం అపారం. ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమివంటి సమస్యలకు మూలకారణంగా తరచూ కనిపించేది ఈ అణిచిపెట్టిన కోపమే. దీనికి విరుగుడు క్షమాగుణమే. ఎవరైనా మనల్ని నొప్పించినా, వారి తప్పులను పదేపదే గుర్తుచేసుకోకుండా ముందుకు సాగగలిగితే, మనసు తేలికవుతుంది. ఇది బలహీనత కాదు -అసలైన శక్తి. ఎందుకంటే క్షమించడానికి ధైర్యం కావాలి, సహనం కావాలి, ఔన్నత్యం కావాలి!

ఈ సూత్రాన్ని వృత్తిపరమైన జీవితంలోకి తీసుకువస్తే కూడా దాని ప్రయోజనం స్పష్టమవుతుంది. తోటి ఉద్యోగి ఒకసారి తప్పు చేసినా, అతనితో శత్రుత్వం పెంచుకోకుండా సహకరించే మనస్తత్వం ఉన్నవారే బృందంలో నిజమైన నాయకులుగా ఎదుగుతారు. కుటుంబ సంబంధాల్లో కూడా, భార్యాభర్తల మధ్య, తల్లిదండ్రులు-పిల్లల మధ్య చిన్న చిన్న అపార్థాలు వచ్చినప్పుడు, పాత తప్పులను తిరిగి తిరిగి ప్రస్తావించకుండా ముందుకు సాగే గుణం ఆ బంధాలను బలపరుస్తుంది. దీనికి విరుద్ధంగా, ప్రతి చిన్న విషయాన్ని లెక్కపెడుతూ, పాత గాయాలను రేపుతూ ఉంటే, ఎంత బలమైన బంధమైనా చివరికి బీటలువారుతుంది.

ఈ పద్యంలోని మరో సూక్ష్మమైన అంశం ఏమిటంటే.. -"నెపమెన్నక" అనే పదం. అంటే, ఉపకారం చేసేటప్పుడు కూడా ఆ వ్యక్తి గతంలో చేసిన తప్పులను ఎత్తిచూపకుండా చేయాలన్నది. కేవలం క్షమించడమే కాదు, ఆ క్షమను గొప్పగా చాటుకోకుండా, సహజంగా, నిష్కల్మషంగా ఆచరించడమే అసలైన ఔన్నత్యం. ఎందుకంటే క్షమించి కూడా ఆ విషయాన్ని పదేపదే గుర్తుచేస్తూ ఉంటే, అది నిజమైన క్షమ కాదు -అది మరో రూపంలో ఉన్న అహంకారమే.

జీవితంలో ప్రశాంతత, సంతోషం కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ సూత్రాన్ని ఆచరించి చూడాలి. ఇతరుల తప్పులను క్షమించడం వల్ల మనకు కలిగే మానసిక ప్రశాంతతే అంతిమంగా మన జీవన నాణ్యతను నిర్ణయిస్తుంది. కీడుకు ప్రతీకారంతో బదులివ్వడంకంటే, మేలుతో స్పందించడమే నిజమైన బలం, నిజమైన సంస్కారం అని సుమతీ శతకకారుడు శతాబ్దాల క్రితమే మనకు బోధించారు. నేటికీ ఆ మాట అంతే వర్తిస్తుంది, అంతే విలువైనది!

---

# పొంచివున్న మరో ముప్పు!?




'హర్మూజ్' సంక్షోభం సద్దుమణగకముందే, భారత్‌కు మరో పెను ముప్పు ఎదురవుతోంది. అది -బాబ్ ఎల్-మండెబ్ జలసంధి సంక్షోభం. యెమెన్‌కు, ఆఫ్రికా కొమ్ము ప్రాంతానికి మధ్యనున్న ఈ వ్యూహాత్మక జలమార్గాన్ని, ఇరాన్ విద్యుత్కేంద్రాలపై అమెరికా దాడి చేస్తే మూసివేయాలని హూతీ తిరుగుబాటుదారులను ఇరాన్ ఆదేశించినట్టు జులై 16న రాయిటర్స్ కథనం వెల్లడించింది. హూతీలకు నిజంగా ఈ జలసంధిని దిగ్బంధించే సామర్థ్యం ఉందా? లేక ఇది కేవలం అమెరికాకు ఇరాన్ పంపుతున్న హెచ్చరిక సంకేతమా? అన్నది ప్రస్తుతానికి అప్రధానం. కానీ ఇది భారత్ మొత్తం వాణిజ్యంలో మూడోవంతుకు పొంచివున్న ముప్పు అన్నది మాత్రం కాదనలేని వాస్తవం. ఇటీవలి పరిణామాలు ఈ ఆందోళనను మరింత బలపరుస్తున్నాయి. హూతీలు ఇప్పటికే సౌదీ అరేబియాపై "సముద్ర దిగ్బంధనం" ప్రకటించారు. సౌదీ నౌకలు బాబ్ ఎల్-మండెబ్ మీదుగా రాకపోకలు సాగించకుండా అడ్డుకుంటున్నారు. బహ్రెయిన్ కేంద్రంగా పనిచేసే జాయింట్ మారిటైమ్ ఇన్ఫర్మేషన్ సెంటర్ కూడా, హూతీలు క్షిపణులు, డ్రోన్లు మోహరించి దాడులకు సన్నద్ధమయ్యారని హెచ్చరించింది. ఇరాన్‌తో అమెరికా యుద్ధ నేపథ్యంలో, హర్మూజ్ జలసంధి మీదుగా ఇరాన్ ట్యాంకర్లపై దాడులు చేస్తుండటంతో, సౌదీ తన చమురు ఎగుమతులను ఎర్ర సముద్రం మీదుగా యాన్‌బు టెర్మినల్‌కు మళ్లించింది. ఇది కూడా ఇప్పుడు ముప్పులో పడింది.

2024లో మనం ఇలాంటి పరిస్థితినే చూశాం. 2023 అక్టోబర్‌లో గాజా యుద్ధం మొదలైనప్పుడు, పాలస్తీనియన్లకు సంఘీభావంగా యెమెన్‌లోని అన్సరల్లా బృందం (హూతీలు) ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించారు. 2023 నవంబర్ నుంచి 2024 మార్చి వరకు, ఇజ్రాయెల్‌తో సంబంధమున్నట్టు భావించిన కనీసం 40 నౌకలను హూతీలు లక్ష్యంగా చేసుకున్నారు. దీనికి ప్రతిస్పందనగా, సింగపూర్, శ్రీలంక సహా మిత్రదేశాలతో కలిసి అమెరికా 2023 డిసెంబర్‌లో ఆపరేషన్ ప్రాస్పరిటీ గార్డియన్ చేపట్టింది. 2024 జనవరిలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 2722 కూడా ఆమోదం పొందింది. ఇజ్రాయెల్ కూడా హూతీలపై ఏకపక్ష దాడులు చేసింది. మంటలు అంటుకున్న బ్రిటిష్ ట్యాంకర్ సిబ్బందిని 2024 జనవరి 26-27 తేదీల్లో భారత నౌకాదళం రక్షించింది. 2025 మేలో అమెరికా కాల్పుల విరమణ ప్రకటించే నాటికి, హూతీలు బలహీనపడినా, జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రపంచంలోని 90 శాతానికి పైగా షిప్పింగ్‌కు బీమా కల్పించే 12 ప్రొటెక్షన్ అండ్ ఇండెమ్నిటీ క్లబ్‌లు అత్యంత రిస్క్-ఎవర్షన్ ధోరణితో వ్యవహరిస్తాయి కాబట్టి, నౌకాయజమానులకు బేరసారాలకు అవకాశం తక్కువ. 2023 నవంబర్ నుంచి 2024 మార్చి మధ్య కనీసం 2,000 నౌకలు సూయజ్ కాలువను తప్పించుకుని, గుడ్ హోప్ కేప్ చుట్టూ ప్రయాణించాయి. ఇది భారత్‌కు కీలక దిగుమతులను ఆలస్యం చేసింది. ప్రపంచ షిప్పింగ్ మార్గాలు 170 ఏళ్ల కిందటి పరిస్థితికి తిరిగి మళ్లాయి. ఈజిప్ట్ సూయజ్ కాలువ ఆదాయంలో నాలుగో వంతు కోల్పోయింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎర్ర సముద్ర ఓడరేవు ఐలత్ 2024 జులైనాటికి దివాలా కోసం దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చింది. ఈసారి పరిస్థితి మరింత అనిశ్చితంగా ఉంది. అమెరికా బలగాలు ఇరాన్‌పై దృష్టి కేంద్రీకరించి ఉన్న నేపథ్యంలో, గతంలో మాదిరిగా ఎర్ర సముద్రాన్ని పరిరక్షించడానికి ముందుకు వస్తాయా? అన్నది స్పష్టత లేదు. 2024లోనే, భారత్‌వైపు వెళ్తున్న నౌకలపై హూతీలు దాడి చేసినప్పుడు, ఆ దాడులను ఆపడానికి న్యూఢిల్లీ నేరుగా టెహ్రాన్‌పై ఒత్తిడి తేవాల్సి వచ్చింది. కానీ అది భారత్-ఇరాన్ సంబంధాలు వేరే విధంగా ఉన్న కాలం. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి కూడా నేడు గతంలోకంటే మరింత విభజితమై ఉంది. "నౌకాయాన స్వేచ్ఛ" కోసం పిలుపునిచ్చినా, దానిని అమలు చేసేందుకు బలగాన్ని ఆమోదించే తీర్మానం ఆమోదం పొందే అవకాశం తక్కువ. చైనా కూడా హూతీలతో పరస్పర ప్రయోజన ఒప్పందాల ద్వారా తన సొంత షిప్పింగ్‌ను రక్షించుకునే ఏకపక్ష వైఖరినే మళ్లీ అనుసరించే అవకాశం ఉంది. హూతీలు నౌకలపై దాడులను తిరిగి ప్రారంభిస్తే, హర్మూజ్ జలసంధి సంక్షోభంతో ఇప్పటికే కుదేలవుతున్న భారత ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే నౌకల్లో భారతీయ నావికులను నియమించవద్దని భారత్ ఇప్పటికే ఆదేశించింది. బాబ్ ఎల్-మండెబ్ వంటి రద్దీగా ఉండే మార్గానికి కూడా అదే ఆంక్షను విస్తరించడం అంత సులభం కాదు. అలా చేస్తే వేలాదిమంది భారతీయ నావికుల భద్రత, సంక్షేమంపై ప్రతికూల ప్రభావం పడుతుంది.

ఈ నేపథ్యంలో భారత్ ఏం చేయాలన్నది కీలక ప్రశ్న. 2024లో లెబనాన్‌లో హిజ్బుల్లా -ఇజ్రాయెల్ మధ్యవర్తిత్వ పాత్రను కాపాడుకోవడానికి ఫ్రాన్స్.. అమెరికా నేతృత్వంలోని ఆపరేషన్‌కు దూరంగా ఉంది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఆసియా, యూరప్‌లతో అనుసంధానం కోసం ఎర్ర సముద్ర షిప్పింగ్ మార్గాలు అవసరమైన ఫ్రాన్స్, జపాన్ -రెండు దేశాలు ఎర్ర సముద్రంలో ఉన్న జిబౌటిలో స్థావరాలు నిర్వహిస్తున్నాయి. వాటి నౌకాదళాలు భారత నౌకాదళంతో సంయుక్త విన్యాసాలు కూడా నిర్వహించాయి. ఇది 2024నాటి పరిణామాలు పునరావృతం కాకుండా ముందస్తుగా నివారించే అవకాశాన్ని భారత్‌కు కల్పిస్తోంది. అందుకే ఫ్రాన్స్, జపాన్‌లతో కలిసి బాబ్ ఎల్-మండెబ్‌లో నౌకలపై దాడులను నిరోధించే దిశగా ఒక నౌకాదళ టాస్క్‌ఫోర్స్‌ను భారత్ చురుగ్గా నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. ఈజిప్ట్, సౌదీ అరేబియాలను కూడా భారత్ భాగస్వాములుగా చేసుకోవడం మంచిది. గాజాపై తమ వైఖరి కారణంగా 2024లో హూతీలకు వ్యతిరేకంగా జరిగిన కూటమిలో ఈ దేశాలు చేరలేదు. కానీ ఇప్పుడు తమ ఆర్థిక వ్యవస్థలే ప్రమాదంలో పడుతున్న నేపథ్యంలో, అవి తటస్థంగా ఉండే అవకాశం తక్కువ. జులై 20న సౌదీ నౌకలపై హూతీలు "సముద్ర దిగ్బంధనం" ప్రకటించడం, బాబ్ ఎల్-మండెబ్ మీదుగా వాటి రవాణాకు ముప్పుగా పరిణమించడం ఇందుకు నిదర్శనం. సూయజ్ నుంచి బాబ్ ఎల్-మండెబ్ వరకు ఎర్ర సముద్రాన్ని పరిరక్షించే విషయంలో ఈ దేశాలతో భారత్ చురుగ్గా సంప్రదింపులు జరపాలి. ఈ ప్రాంతంలోని ఇతర భాగస్వాములకు కూడా సమాచారం అందించాలి. ఇది వ్యూహాత్మక కూటమి కాకుండా, ఒక నిర్దిష్ట రంగానికే పరిమితమైన "వాణిజ్య రక్షణ టాస్క్‌ఫోర్స్"గా ఉండాలన్నది గమనించాల్సిన విషయం. నౌకలు, సిబ్బందితో పాటు, భారత్ నిర్వహిస్తున్న ఇన్ఫర్మేషన్ ఫ్యూజన్ సెంటర్ -హిందూ మహాసముద్ర ప్రాంతం అవసరమైన సముద్ర పరిజ్ఞానాన్ని అందించగలదు. ఫ్రాన్స్, జపాన్ నేలపై సహాయక సదుపాయాలను సమకూర్చగలవు. యూరప్, భారత్, జపాన్‌లకు వెళ్తున్న వాణిజ్య, పౌర నౌకలకు రక్షణ కవచం లేదా ఎస్కార్ట్ సదుపాయాలు కల్పించవచ్చు. ఈ ప్రాంతంలో "సాగర్" (సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ద రీజియన్) విధానంలో భాగంగా, సముద్ర నియమాలు, ప్రమాణాలపై గౌరవాన్ని కాపాడేందుకు భారత్ నిబద్ధతకు ఈ టాస్క్‌ఫోర్స్ శాశ్వత నిదర్శనంగా నిలుస్తుంది. బాబ్ ఎల్-మండెబ్.. అక్షరాలా "కన్నీటి ద్వారం"గా ఈసారి మారకుండా నిరోధించే బాధ్యత, సామర్థ్యం రెండూ భారత్‌కు ఉన్నాయి. ■

---




స్నేహం అంటే గొప్ప మాటలు కాదు -కలిసి నవ్విన క్షణాలు, పంచుకున్న చిన్న ఆనందాలు. రోజువారీ జీవితంలో మనం పెద్ద విషయాల వెంట పరిగెడుతూ, చిన్న చిన్న ఆనందాలను మర్చిపోతుంటాం. కానీ నిజానికి, హృదయానికి నిజమైన విశ్రాంతి దొరికేది ఆ చిన్న క్షణాల్లోనే.. ఒక స్నేహితుడితో పంచుకున్న నవ్వులో, ఓ చిన్న మాటలో, ఓ చిరు జ్ఞాపకంలో. అలాంటి క్షణాలే మనసుకు కొత్త ఉదయాన్ని, కొత్త శక్తిని ఇస్తాయి. అందుకే స్నేహాన్ని, దాంట్లోని చిన్న ఆనందాలను జీవితంలో ఎప్పుడూ కాపాడుకోవాలి.

-మహాదేవ

---

### వింతల్లో వింతలు

## నటుడి ముఖంతో లెట్యూస్



టోక్యో సూపర్ మార్కెట్లలో ఓ వింత ఉత్పత్తి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జపాన్ ప్రముఖ నటుడు తత్సుయా ఫుజివారా ముఖచిత్రంతో ప్యాక్ చేసిన లెట్యూస్ కూరగాయలు తాజాగా అమ్మకానికి వచ్చాయి. ఇది కేవలం ప్రచార స్టంట్ కాదు, వ్యర్థాలను తగ్గించే ఉద్దేశంతో రూపొందించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమం. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా లెట్యూస్ త్వరగా వాడిపోతుండటంతో, జపాన్‌లో 60 శాతానికి పైగా ప్రజలు దీనిని పారేస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నష్టాన్ని అరికట్టేందుకు ఆహార దిగ్గజం అజినోమోటో, ఒక రైతు సహకార సంఘంతో కలిసి నటుడి ముఖాన్ని ప్యాకింగ్‌పై ముద్రించే వినూత్న ఆలోచనతో ముందుకొచ్చింది. పరిమిత సంఖ్యలో పదివేల ప్యాకెట్లు మార్కెట్లోకి రాగానే, అమ్మకాలు అనూహ్యంగా పెరిగాయి. సోషల్ మీడియాలో ఈ ఫొటోలు నెటిజన్ల నవ్వులు, కామెంట్లతో నిండిపోయాయి.

# కొట్టి.. పడగొట్టి..

## రెండో టీ20లో భారత్ ఘనవిజయం

## జింబాబ్వేతో సిరీస్ కైవసం

## మెరిసిన ఇషాన్, తిలక్

## భారత్ ఐ జింబాబ్వే ఆఖరి టీ20 నేడే

## సాయంత్రం 4.30 నుంచి



చిన్న జట్టని జింబాబ్వేను తక్కువ అంచనా వేయకుండా.. పక్కా ప్రణాళికతో, సమష్టిగా సత్తా చాటిన టీమ్ఇండియా.. వరుసగా రెండో విజయంతో మరో మ్యాచ్ మిగిలుండగానే టీ20 సిరీస్‌ను చేజిక్కించుకుంది. ఈసారి మొదట బ్యాటింగ్ చేసి ఇషాన్ కిషన్, తిలక్ వర్మ మెరుపులతో భారీ స్కోరు సాధించిన భారత్.. తర్వాత బౌలర్ల సమష్టి ప్రదర్శనతో తక్కువ స్కోరుకే ప్రత్యర్థిని పరిమితం చేసి భారీ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. జింబాబ్వే పర్యటనలో మరోసారి తిరుగులేని ఆధిపత్యం చలాయించిన భారత్.. మూడు టీ20ల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. శనివారం ఏకపక్షంగా సాగిన రెండో టీ20లో శ్రేయస్ సేన 90 పరుగుల తేడాతో ఆతిథ్య జట్టును చిత్తు చేసింది. మొదట 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఇషాన్ కిషన్ (81; 44 బంతుల్లో 9ఐ4, 2ఐ6), తిలక్ వర్మ (60 నాటౌట్; 29 బంతుల్లో 5ఐ4, 3ఐ6) మెరుపులతో భారత్ 5 వికెట్లకు 219 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ప్రిన్స్ యాదవ్ (2/10), యశ్ ఠాకూర్ (2/30), రవి బిష్ణోయ్ (1/20), అభిషేక్ శర్మ (3/17)ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు తడబడ్డ జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకే కుప్పకూలింది. బ్రయాన్ బెనెట్ (32; 19 బంతుల్లో 3ఐ4, 3ఐ6) టాప్‌స్కోరర్. సిరీస్‌లో చివరిదైన మూడో టీ20 ఆదివారం జరుగుతుంది.

**టపటపా..:** జింబాబ్వే 220 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తుందనే అంచనాలు లేవు కానీ.. ఆ జట్టు పోరాడుతుందని అనుకుంటే, అలాంటిదేమీ జరగలేదు. ఓపెనర్ బ్రయాన్ బెనెట్ జట్టుకు మెరుపు ఆరంభాన్నిచ్చినప్పటికీ.. జింబాబ్వే ఇన్నింగ్స్‌లో మెరుపులు అతనున్నంత వరకే పరిమితం అయ్యాయి. నాలుగో ఓవర్లో అతడిని యశ్ ఠాకూర్ ఔట్ చేయగా.. జింబాబ్వే పతనానికి గేట్లు ఎత్తేసినట్లయింది. తర్వాతి ఓవర్లో బెన్ కరన్ (1)ను పెవిలియన్ చేర్చిన ప్రిన్స్ యాదవ్.. తర్వాత జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజాను డకౌట్ చేశాడు.

మధ్యలో మైయర్స్ (12)ను రవి బిష్ణోయ్ బౌల్డ్ చేశాడు. మద్వీర (2) కూడా ఇలా వచ్చి అలా వెళ్లిపోవడంతో 65/5తో జింబాబ్వే భారీ ఓటమి దిశగా సాగింది. ప్రిన్స్ రెండో ఓవర్ వేస్తూ కాలు పట్టేయడంతో మైదానాన్ని వీడగా.. పార్ట్‌టైమర్లు రంగంలోకి దిగారు. శివమ్ దూబె, తిలక్ వర్మ తలో వికెట్ తీయగా.. అభిషేక్ వర్మ చివరి నాలుగు వికెట్లలో మూడు తన ఖాతాలో వేసుకుని జింబాబ్వే కథను ముగించాడు. బర్ల్ (20), మరుమాని (24), ఎవాన్స్ (19) కాస్త పోరాడడంతో ఆతిథ్య జట్టు వంద దాటగలిగింది.

ఓపెనర్లు పడ్డా..: మొదట భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కకపోయినా.. ఇషాన్, తిలక్ మెరుపులతో భారీ స్కోరు చేయగలిగింది. రెండో ఓవర్లోనే అభిషేక్ (8)ను ఔట్ చేసి ముజరబాని భారత్‌ను దెబ్బ తీశాడు. గత మ్యాచ్‌లో మెరుపు అర్ధశతకం బాదిన వైభవ్ సూర్యవంశీ.. ఈ మ్యాచ్‌లోనూ ఊపుమీద కనిపించాడు కానీ, పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. ఎంగరవ వేసిన మూడో ఓవర్లో వరుసగా 4, 6, 4, 4 బాదిన వైభవ్.. షార్ట్ పిచ్ బంతి బలహీనతతో ఓవర్ చివరి డెలివరీకి ఔటైపోయాడు.

29 పరుగులకే ఓపెనర్లిద్దరూ వెనుదిరిగినా.. ఇషాన్ రెచ్చిపోవడంతో స్కోరు బోర్డు దూసుకెళ్లింది. కెప్టెన్ శ్రేయస్ (25).. ఇషాన్‌తో మూడో వికెట్‌కు 66 పరుగులు జోడించి ఔటయ్యాడు. ఇషాన్‌కు తిలక్ తోడవడంతో ఇన్నింగ్స్ టాప్ గేర్‌లోకి వెళ్లింది. రజా వేసి 15వ ఓవర్లో ఇషాన్ 4, 4, 6 బాదితే.. తిలక్ ఒక ఫోర్ కొట్టాడు. 31 బంతుల్లోనే అర్ధశతకం సాధించిన ఇషాన్.. ఆ తర్వాత మరింత దూకుడుగా ఆడాడు. సెంచరీ చేసేలా కనిపించిన అతను 18వ ఓవర్లో ఔటైనా.. రింకు (12), దూబె (6 నాటౌట్)లతో కలిసి తిలక్ జట్టుకు భారీ స్కోరు అందించాడు. ఇషాన్, తిలక్ నాలుగో వికెట్‌కు 94 పరుగులు జోడించారు.

# ఝుండూ పతక జెండా

## కామన్వెల్త్ క్రీడల్లో భారత్ బోణీ

## పారా పవర్‌లిఫ్టింగ్‌లో కుమార్‌కు కాంస్యం



కామన్వెల్త్ క్రీడల్లో భారత్ బోణీ కొట్టింది. తెలుగబ్బాయి కార్తీక్ బుడిగిన త్రుటిలో పతకం కోల్పోయిన కొద్దిసేపటికే ఝుండూ కుమార్ పతక జెండా పాతాడు. భారత్‌కు తొలి పతకం అందించాడు. పారా పవర్‌లిఫ్టింగ్‌లో అతడు కాంస్యంతో మెరిశాడు.

కామన్వెల్త్ క్రీడల్లో భారత్ కంచు మోగించింది. బిహార్‌లోని చిన్న గ్రామం నుంచి వచ్చిన పారాఅథ్లెట్ ఝుండూ కుమార్ పురుషుల హెవీవెయిట్ పవర్‌లిఫ్టింగ్‌లో మూడో స్థానం సాధించాడు. కొద్దిలో అతడు స్వర్ణం చేజార్చుకున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ముగిసిన ఈ పోటీలో ఝుండూ 130.9 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. మొదట అతడు 181 కేజీలు, 190 కేజీలు విజయవంతంగా ఎత్తాడు. అయితే 196 కేజీల బరువును ఎత్తడంలో విఫలమై మూడో స్థానంతో ముగించాడు. ఝుండూ కేవలం రెండు పాయింట్ల తేడాతో స్వర్ణం కోల్పోవడం గమనార్హం. మరో భారత పవర్‌లిఫ్టర్ సుధీర్ (114.1) ఆరో స్థానంలో నిలిచాడు. నైజీరియాకు చెందిన ఇద్రిస్ రిలువాన్ (132.8) పసిడి కైవసం చేసుకోగా.. మ్యాథ్యూ హార్డింగ్ (131) రజతం గెలిచాడు.

**లాన్‌బౌల్స్‌లో హ్యాట్రిక్..:** లాన్‌బౌల్స్‌లో భారత మహిళల జోడీ అదరగొడుతోంది. మహిళల పెయిర్స్ ఈవెంట్లో రూపరాణి టిర్కీ, పింకి సింగ్ జంట హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. శనివారం మూడో మ్యాచ్‌లో రూప, పింకి ద్వయం.. పారిస్ బేకర్, మిలికా నాథన్ (టోంగా) జంటపై టైబ్రేక్‌లో నెగ్గింది. 5-2తో తొలి సెట్ దక్కించుకున్న భారత జోడీ.. 4-6తో రెండో సెట్‌ను ప్రత్యర్థికి కోల్పోయింది. దీంతో మ్యాచ్ టైబ్రేక్‌కు వెళ్లింది. పురుషుల సింగిల్స్‌లో పుతుల్ సోనోవాల్ తొలి ఓటమి చవిచూశాడు. మొదటి రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన అతడు మూడో పోరులో 0-2తో ఇజాత్ షామీర్ (మలేసియా) చేతిలో ఓడాడు.

**ప్రిక్వార్టర్స్‌లో సచిన్ సివాచ్..:** బాక్సింగ్‌లో సచిన్ సివాచ్ తొలి రౌండ్లో సత్తాచాటాడు. అతడు పురుషుల 60 కేజీల విభాగంలో 4-1తో కెమా అల్ అహ్మదీ (కెనడా)పై ఘనవిజయంతో ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశించాడు. సచిన్ తర్వాతి రౌండ్లో విలియమ్ హెవిట్ (ఇంగ్లాండ్)ను ఢీకొంటాడు.

**స్విమ్మర్లు విఫలం..:** పురుషుల 400 మీటర్ల ఫ్రీస్టైల్ ఈవెంట్లో భారత స్విమ్మర్లు నిరాశపరిచారు. దక్షణ్ శశికుమార్ (3 నిమిషాల 58.09 సెకన్లు), ఆర్యన్ (4:00.26) వరుసగా 15, 16వ స్థానాల్లో నిలిచి ఫైనల్‌కు దూరమయ్యారు. పురుషుల వంద మీటర్ల ఫ్రీస్టైల్ ఎస్13 (దృష్టిలోపం ఉన్న అథ్లెట్లు) స్విమ్మింగ్ ఫైనల్లో కార్తీక్ బుడిగిన త్రుటిలో పతకం చేజార్చుకున్నాడు. కార్తీక్ 57.57 సెకన్లలో ఈత పూర్తి చేసి నాలుగో స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికా స్విమ్మర్ నాథన్ హెండ్రిక్స్ (54.54 సె) స్వర్ణం సాధించాడు. స్టీఫెన్ క్లెగ్ (55.16 సె, స్కాట్లాండ్) రజతం, మ్యాథ్యూ రెడ్‌ఫెర్న్ (56.86, ఇంగ్లాండ్) కాంస్యం గెలిచారు.

మరోవైపు మహిళల 3ఐ3 వీల్‌ఛైర్ బాస్కెట్‌బాల్ ఈవెంట్లో భారత జట్టు పరాజయం పాలైంది. ఆరంభం నుంచి తడబడిన భారత్ 1-16తో వేల్స్‌కు తలొంచింది. ఈ ఓటమితో మిగతా గ్రూప్ దశ మ్యాచ్‌ల్లో తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

జిమ్నాస్టిక్స్ మహిళల

టీమ్ ఫైనల్లో భారత అమ్మాయిలు రాణించలేకపోయారు. సబ్‌డివిజన్-3 ముగిసేసరికి భారత్ 123 పాయింట్లతో 5వ స్థానంలో నిలిచి, పతక అవకాశాల్ని కోల్పోయింది. అయితే భారత్ తరఫున అత్యుత్తమ ప్రదర్శన చేసిన ప్రతిష్ఠ సమాంత (42.250 పాయింట్లు), ఇషితా రావలె (41.700) మహిళల ఆల్‌రౌండ్ వ్యక్తిగత ఫైనల్‌కు అర్హత సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# విప్లవ పథం: నక్సలైట్ పాత్రల్లో మెప్పించిన టాప్-5 కథానాయికలు

తెలుగు చిత్రసీమలో నాయిక ప్రాధాన్యం ఉన్న పాత్రలకు ఎప్పుడూ ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది. కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా.. సమాజంలోని అసమానతలకు వ్యతిరేకంగా తుపాకీ చేతబట్టి విప్లవ పోరాటాలు చేసే నక్సలైట్ పాత్రల్లో నటించి మెప్పించడం ప్రతి నటికి ఒక గొప్ప సవాలు. విప్లవ భావజాలాన్ని, భావోద్వేగాలను పండించి నక్సల్స్ పాత్రల్లో






అలరించిన కథానాయికల వైపు దర్శకులు, ప్రేక్షకులు ఎప్పుడూ ఆసక్తి చూపుతూనే ఉన్నారు. ఈ తరహా పాత్రల్లో మెప్పించిన మేటి నటిగా లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. 'ఒసేయ్ రాములమ్మ' చిత్రంలో ఈ సీనియర్ నటి పోషించిన రాములమ్మ పాత్ర తెలుగు సినిమా చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచింది. దొరల అన్యాయాలకు వ్యతిరేకంగా అడవి బాట పట్టి నక్సలైట్‌గా మారిన పాత్రలో విజయశాంతి చూపించిన రౌద్రం.. పవర్‌ఫుల్ నటన ప్రేక్షకులను తీవ్రంగా ప్రభావితం చేశాయి. అలాగే సహజనటి జయసుధ కూడా గతంలో 'మహా సంగ్రామం' వంటి చిత్రాలలో నక్సలైట్ తరహా పాత్రను అత్యంత హుందాతనంతో భావోద్వేగాలను పండించి తన నటనా ప్రతిభను నిరూపించుకున్నారు. ఇక ప్రస్తుత తరం హీరోయిన్లలో సాయి పల్లవి 'విరాటపర్వం' సినిమాలో 'వెన్నెల'గా నక్సలైట్ కథాంశంలో జీవించారు. కామ్రేడ్ రవన్న భావజాలానికి ఆకర్షితురాలై... ప్రేమ కోసం అడవి బాట పట్టిన అమాయకపు పల్లెటూరి అమ్మాయిగా సాయి పల్లవి కనబరిచిన నటన విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇటీవలే విడుదలైన 'మాఇంటి బంగారం' చిత్రంలో సమంత కూడా నక్సలైట్ నేపథ్య డైనమిక్ పాత్రలో సరికొత్త కోణాన్ని ఆవిష్కరించారు. అలాగే రష్మిక మందన్న 'మైసా' చిత్రంలో కట్టుబొట్టు మార్చి రౌద్ర రూపంతో కూడిన విప్లవాత్మక పాత్రను పోషించడం ఈ ట్రెండ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది.

కేవలం అగ్ర కథానాయికలే కాకుండా.. టాలీవుడ్‌లో వచ్చిన పలు పరిమిత బడ్జెట్.. కంటెంట్ బేస్డ్ సినిమాల్లో కూడా నటీమణులు నక్సలైట్ పాత్రల్లో అద్భుతంగా రాణించారు. అప్పట్లో ప్రసాద్ దర్శకత్వంలో వచ్చిన 'ఎర్రసైన్యం', 'ఎన్‌కౌంటర్' వంటి చిత్రాల్లో విప్లవ నాయకిలుగా నటించిన నటీమణులు పల్లెటూరి ప్రజల ఆక్రందనలకు చలించి విప్లవ పోరాటాల బాట పట్టే ప్రజా యోధులుగా నటించారు. అటు బాలీవుడ్‌లో 'హజారోన్ ఖ్వాయిషేన్ ఐసీ' చిత్రంలో చిత్రంగద సింగ్... కోలీవుడ్‌లో ప్రకాష్ రాజ్ దర్శకత్వం వహించిన 'కంజీవరమ్' లో.. పలు తమిళ రాజకీయ-విప్లవ సినిమాల్లో సౌత్ కథానాయికలు నక్సల్స్ గానో.. తిరుగుబాటుదారుల పాత్రల్లోనో నటించి మెప్పించారు.ప్రజా యుద్ధనౌక, విప్లవ చిత్రాల పితామహుడు ఆర్. నారాయణమూర్తి దర్శకత్వం వహించిన ఎర్రసైన్యం చిత్రంలో యాంకర్ ఉదయభాను నక్సలైట్ గా అద్భుతంగా నటించి మెప్పించారు. ఆయన తెరకెక్కించిన చీమలదండు, దళం, ఒకే ఒక్కడు, లాల్ సలామ్ వంటి చిత్రాలలో నక్సలైట్లుగా .. విప్లవ పోరాట నాయికలుగా నటీమణులు అత్యంత సహజమైన అభినయంతో మెప్పించారు. రొటీన్ కమర్షియల్ హంగులకు




PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com